**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136


# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:21 | శుక్రవారం ఆగస్టు 15 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




»22 తర్వాత శుభదినాలు కావు.. మిస్సయితే దసరా వరకు ఆగాల్సిందే!

»ఖమ్మం జిల్లా అశ్వారావుపేట సెగ్మెంట్ లో ప్రారంభించనున్న సీఎం?

»పలుచోట్ల చురుకుగా కొనసాగుతున్న నిర్మాణం

హైదరాబాద్: ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుంది. ఈ నెలాఖరు నాటికి ఇండ్లు ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నెల 22తో శ్రావణ మాసం పూర్తవుతుంది. 23 వ తేదీ నుంచి భాద్రపద మాసం స్టార్ట్ అవుతుంది. సహజంగా భాద్రపద మాసాన్ని శూన్యమాసంగా పరిగణిస్తారు. ఈ నెలలో శుభకార్యాలు చేయరు. దీంతో శ్రావణమాసంలోనే పూర్తి చేయాలని సీఎం భావిస్తున్నట్టు తెలుస్తోంది.

ఖమ్మం జిల్లా అశ్వారావు పేట సెగ్మెంట్ పరిధిలోని చంద్రుగొండ మండలంలో సుమారు యాభై గృహాల నిర్మాణం పూర్తయిందని, వాటిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మించింది. ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలను నిర్మించాలని సంకల్పంగా పెట్టుకొని ముందుకు సాగుతున్న విషయం తెలిసిందే. ఇందుకోసం ప్రత్యేక యాప్ ను రూపొందించింది. ఎలాంటి అక్రమాలు జరగకుండా కమిటీలు వేసింది. నిర్మాణం ప్రారంభించిన ప్రదేశం వివరాలను యాప్ లో పొందు పర్చింది. వాటికి జియో ట్యాగింగ్ కూడా చేసింది. నిజమైన లబ్ధిదారులకు మాత్రమే అందేలా అనేక చర్యలు చేపట్టింది. ఇందుకోసం అవసరమైన ఇసుకను కూడా ప్రభుత్వం ఉచితంగా అందించింది. దీంతో నిర్మాణాలు చురుకుగా సాగుతున్నాయి. కొన్ని చోట్ల చివరదశకు చేరుకోగా మరికొన్ని చోట్ల పూర్తయ్యాయి. వాటిని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని సమాచారం.

## బాలికపై అత్యాచారం, హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష



2లో..

## ఆ 65 లక్షల మంది వివరాలు బయటపెట్టాలి..

ఈసీకి 'సుప్రీం' ఆదేశాలు



2లో..

## జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే అసహ్యం వేస్తోంది: అయ్యన్నపాత్రుడు



2లో..

# నీటి వనరుల సంరక్షణతోనే భూగర్భ జలాలు పెరుగుతాయి

»సమర్థ నీటి నిర్వహణతో కరవును తరిమేయవచ్చు

»సాగునీటి శాఖలో ఇంజనీరింగ్ వ్యవస్థను రీ-స్ట్రక్చర్ చేస్తాం

»నీటి నిర్వహణలో సాగు నీటి సంఘాల భాగస్వామ్యం ఉండాలి

»ఉత్తరాంధ్ర, వెలుగొండ, గాలేరు-నగరి సుజల స్రవంతిపై దృష్టి

»జిల్లా కలెక్టర్లు, అధికారులతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్

నీటి వనరులను పూర్తి స్థాయిలో సంరక్షించినప్పుడే భూగర్భజలాలు పెరుగుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి సాగు నీటి సంఘాలు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి నిర్వహణ, చివరి భూములకు నీరందించడం, సమర్థ నీటి వినియోగం వంటి అంశాలపై చర్చించారు. పాలకొల్లు నుంచి మంత్రి నిమ్మల రామానాయుడు ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."సమర్ధ నీటి నిర్వహణతో రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో నీటిని నిల్వ చేసుకోగలిగాం. రిజర్వాయర్లు, బ్యారేజీల్లో మొత్తంగా కలిపి 82.29 శాతం మేర నింపుకోగలిగాం.



2లో..

## రాహుల్‌గాంధీ రాజీనామా చేస్తే..

బ్యాలెట్ విధానంలో ఎన్నికలు: ఎంపీ రఘునందన్‌రావు



»దేశానికి ప్రతిపక్ష నాయకుడు అయిన రాహుల్ గాంధీకి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరం.

»బ్యాలెట్ పేపర్ కాకుండా ఈవీఎంల ద్వారా ఎన్నికలను ప్రవేశపెట్టింది గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే (రాజీవ్ గాంధీ).

హైదరాబాద్: దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "బ్యాలెట్ పేపర్ కాదని ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం (రాజీవ్‌గాంధీ) ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తాం. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ.

పేజి 2లో ▶

## భారీ వర్షాలు..

# ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి: పొంగులేటి





హైదరాబాద్: వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.

# సంపాదకీయం

## అబద్ధమే ట్రంప్ ఆయుధం



నికోలో మాకియవెల్లి (1469%-1527), పాలకుడు కానప్పటికీ, తన 'ది ప్రిన్స్' పుస్తకంలో పాలకులు రాజ్య స్థిరత్వం కోసం వ్యూహాత్మకంగా మోసం చేయవచ్చునని సలహా ఇచ్చాడు. క్లియోపాత్రా మోసపూరిత దౌత్యంలో ప్రసిద్ధి చెందింది. నీరో చక్రవర్తి అధికారాన్ని నిలబెట్టుకోవడానికి, ప్రత్యర్థులను తొలగించడానికి అబద్ధాలను ఉపయోగించాడు. ఇంగ్లాండ్‌కు చెందిన మొదటి ఎలిజబెత్ రాణి దౌత్యంలో వ్యూహాత్మక మోసం వాడటంలో పేరు పొందింది. సోవియట్ నాయకుడు స్టాలిన్ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి తప్పుడు ప్రచారాన్ని, సమాచారాన్ని ఉపయోగించాడు. ఇలా చరిత్రలో చాలా మంది పాలకులు రాజకీయ లక్ష్యాలను సాధించడానికి మోసపూరితంగా ప్రవర్తించారని చరిత్రకారులు రికార్డు చేశారు. ఈ క్రమంలోకి చక్కగా ఒదిగిపోయే నాయకుడు, వీరికి వర్తమానంలో వారసుడు ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అమెరికా రాజకీయ చరిత్రలోనే అతి ఎక్కువ తప్పుదారి పట్టించే ప్రకటనలు చేసిన నాయకుడిగా ట్రంప్‌ను పత్రికలు, పరిశోధకులు గుర్తించారు. ట్రంప్ తన అధ్యక్ష పదవీకాలంలో 30,573 తప్పుదారి పట్టించే వాదనలు చేశారని వాషింగ్టన్ పోస్ట్ పత్రిక నమోదు చేసింది. అంటే రోజుకి సగటున 21 కంటే ఎక్కువ తప్పుడు వ్యాఖ్యలు అన్నమాట. సీఎన్ఎన్ రికార్డుల ప్రకారం ట్రంప్ ఒక్క ఇంటర్వ్యూలోనే 32 తప్పుడు వాదనలు, ఒక ప్రసంగంలోనే 18 తప్పుడు వాదనలు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆయన తప్పుడు వ్యాఖ్యలు ప్రధానంగా ఆర్థిక పరిస్థితులు, ఉద్యోగాల పెరుగుదల, తయారీ రంగం విస్తరణ వంటి విషయాలలో కనిపించాయి. ఉదాహరణకు, చైనాపై విధించిన సుంకాలను "చైనా చెల్లిస్తోంది" అని మళ్ళీ మళ్ళీ చెబుతూ వచ్చాడు. కానీ వాస్తవానికి ఆ భారాన్ని అమెరికా దిగుమతిదారులే మోశారని అధ్యయనాలు నిరూపించాయి. అలాగే, తయారీ రంగంలో రికార్డు స్థాయిలో వృద్ధి జరిగిందని, కోట్ల ఉద్యోగాలు సృష్టించానని చెప్పినా, గణాంకాలు దీనికి విరుద్ధం. కరోనా సమయంలో కూడా ట్రంప్ తప్పుడు వ్యాఖ్యాల ప్రభావం తీవ్రంగా కనిపించింది. కోవిడ్ తీవ్రతను తక్కువ చేసి చూపుతూ, దానిని సాదాసీదా ఫ్లూతో పోల్చాడు. మరణాల శాతం తక్కువగా ఉందని చెప్పాడు. 2020 ఎన్నికల ఫలితాలపై ఆయన చేసిన తప్పుడు ఆరోపణలు అమెరికాలో విస్తృతమైన అపోహలను సృష్టించాయి. ఎన్నికల్లో మోసం జరిగిందని మళ్ళీ మళ్ళీ చెబుతూ వచ్చినా- అన్ని చట్టపరమైన పరిశీలనలు, కోర్టు తీర్పులు ఆ ఆరోపణలను ఖండించాయి. వలసదారులు, నేరాల గణాంకాల గురించి కూడా ఆయన అనేక వ్యాఖ్యలు వాస్తవానికి విరుద్ధంగా, రెచ్చగొట్టే విధంగా ఉన్నాయి.ప్రభుత్వ సంస్థల నమ్మకాన్ని దెబ్బతీయడంలో కూడా ట్రంప్ పద్ధతి ప్రత్యేకం. తన వాదనలకు విరుద్ధంగా గణాంకాలు చెప్పిన ఫెడరల్ అధికారులను విమర్శించడం, లేదా తొలగించడం, తనకు ప్రతికూలమైన డేటాను "నకిలీ" అని పిలవడం చేశారు. పరిశీలకులు దీన్ని "ఫైర్‌హోసింగ్" అంటున్నారు. అంటే తప్పుదారి పట్టించే సమాచారాన్ని పెద్ద ఎత్తున, వేగంగా, నిరంతరాయంగా వెల్లువెత్తించి, ప్రజల విమర్శనాత్మక ఆలోచనను చంపివేయడం. దీనివల్ల వాస్తవం ఏమిటో నిర్ధారించడం కష్టమవుతుంది. ఈ శైలి ఇప్పుడు ట్రంప్ రెండవసారి అధ్యక్షుడైన తరువాత మరింత తీవ్రస్థాయిలో నడుస్తోంది. ఆర్థిక వ్యవస్థ, ఔషధ ధరలు, రాజకీయ విజయాలు వంటి అనేక అంశాల్లో తప్పు అని తేలిన వాదనలనే ఆయన తిరిగి తిరిగి చెబుతున్నాడు. ఈ తప్పుడు వ్యాఖ్యలు మీడియా, ప్రభుత్వ సంస్థలు, ప్రజాస్వామ్య వ్యవస్థలపై నమ్మకాన్ని క్రమంగా దెబ్బతీసి, అమెరికా రాజకీయ సంభాషణనే మౌలికంగా మార్చేశాయి.వర్తమాన కాలాన్ని సత్యానంతర కాలం అంటున్నారు. ఇందులో వాస్తవాల కంటే భావోద్వేగాలు, వ్యక్తిగత నమ్మకాలు ఎక్కువగా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేస్తాయి. ఈ పరిస్థితిలో, స్పష్టమైన సాక్ష్యాలు ఉన్నా కూడా, తమ భావాలకు లేదా అభిప్రాయాలకు అనుగుణంగా ఉన్న విషయాలనే ప్రజలు ఎక్కువగా నమ్ముతారు. పక్షపాతపూరిత వార్తా మాధ్యమాల ద్వారా తప్పుడు సమాచారం మరింత విస్తరిస్తుంది. ఈ మధ్యకాలంలో సత్యానంతరత గురించి అనేక పుస్తకాలు, అధ్యయనాలు వచ్చాయి. అన్నీ కూడా ట్రంప్‌నే ఉదాహరణగా చూపించటం గమనార్హం.ట్రంప్ చెప్పిన, చెపుతున్న అబద్ధాలకు అంతులేదు. గాజా గురించి మాట్లాడుతూ "నేను అక్కడికి వెళ్లాను, అది చాలా సంక్లిష్ట ప్రదేశం" అన్నాడు. అయితే, ఆయన గాజాకు ఎప్పుడూ వెళ్లినట్టు ఎలాంటి ఆధారాలూ లేవు. ఏ రికార్డులూ ట్రంప్ గాజా ప్రయాణాన్ని నిర్ధారించలేదు. ఎందుకంటే అసలు అలాంటి ప్రయాణం జరగనేలేదు. సీఎన్ఎన్ లాంటి వార్తా సంస్థలు దాన్ని తప్పుడు ప్రచారంగా కొట్టివేశాయి. అలాగే, "హమాస్ దాడులు అమెరికా పన్ను చెల్లింపుదారుల డబ్బుతో జరిగాయి" అనీ, "బైడెన్ ప్రభుత్వమే ఇందుకు కారణం" అనీ ట్రంప్ అన్నాడు. ఈ వాదన పూర్తిగా తప్పు. ఈ నిధులు ఇరాన్‌కు మానవతా సహాయం రూపంలో (ఆహారం కోసం, మందులు కోసం) ఇచ్చినవి, సైనిక ప్రయోజనాల కోసం కాదు. గాజాకు పంపిన ఆహార సరఫరాలను హమాస్ దొంగిలించి, అమ్మేస్తోందని కూడా ట్రంప్ ఆరోపించాడు. అయితే అమెరికా ప్రభుత్వ నివేదికల్లో దీనికి ఎలాంటి ఆధారాలు లభించలేదు. గాజాలో పెద్ద సంఖ్యలో పౌరుల మరణాలకు ఇజ్రాయెల్ కారణమని ట్రంప్ అన్నట్లు ఒక వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమయింది. కానీ ఇది కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా తయారు చేసిన నకిలీ వీడియో అని తరువాత బయటపడింది. ట్రంప్ అలాంటి వ్యాఖ్య చేసిన రికార్డు ఎక్కడా లేదు. అంతకంటే ముఖ్యంగా, ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణకు తానే ప్రధాన కారణమని ప్రచారం చేసుకున్నాడు. వాస్తవానికి కాల్పుల విరమణ చర్చలు ట్రంప్ ప్రమేయానికి ముందే ప్రారంభమయ్యాయి.మరింత విచిత్రంగా, ఎటువంటి సంకోచం లేకుండా ట్రంప్ అనేకసార్లు తాను భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధం అణుయుద్ధం అయ్యే ప్రమాదాన్ని ఆపేశానని చెప్పుకున్నాడు. ఇరుదేశాలతో ఉన్న అన్ని వాణిజ్య ఒప్పందాలను రద్దు చేస్తానని బెదిరించడం వల్లే యుద్ధం ఆగిందన్నాడు. అయితే, భారత అధికారులు ఈ కథనాన్ని పూర్తిగా ఖండించారు. కాల్పుల విరమణ అనేది భారత-పాకిస్థాన్ సైనిక వ్యవస్థల మధ్య నేరుగా జరిగిన చర్చల ఫలితమని, ఎటువంటి బయటి మధ్యవర్తిత్వం లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా ట్రంప్ కశ్మీర్ సమస్యను పరిష్కరించడానికి భారత ప్రధాని మోదీ తన మధ్యవర్తిత్వాన్ని కోరాడని అన్నాడు. దీనిని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ వెంటనే ఖండించింది."నాయకులు తమ అబద్ధాలకు సరిపడేలా వాస్తవాన్ని మలచుకునే అధికారాన్ని పొందే ముందు నుంచే, వాళ్ళు వాస్తవాల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యాన్ని, నిరాదరాన్ని చూపుతారు. వాళ్ళకి నిజం అనేది స్వతంత్రంగా ఉండే విషయం కాదు. దాన్ని సృష్టించగల, మార్చగల మనిషి శక్తిపైనే అది ఆధారపడుతుందని వాళ్ళు నమ్ముతారు," అని అంటుంది హోనా అరెండ్ తన రచన 'The Origins of Totalitarianism'లో. కచ్చితంగా ట్రంప్ చేసింది, చేస్తున్నది అదే. తప్పుదారి పట్టించే వాదనల వెనుక ట్రంప్‌కు ఉన్న కారణాలు మానసిక, వ్యూహాత్మక, సాంస్కృతిక కారకాల మిశ్రమం నుంచి పుట్టాయనుకోవచ్చు. ట్రంప్ 'స్వయం ప్రేమ' లక్షణాలను ప్రదర్శిస్తాడని, స్వీయ-గొప్పతనం కోరుకుంటాడని, అపరాధ భావన లేకుండా అబద్ధాలు చెబుతాడని పరిశీలకులు అంటున్నారు. ట్రంప్ అబద్ధాలన్నీ ప్రజా విశ్వాసాన్ని, ప్రజాస్వామ్య ప్రక్రియలను దెబ్బతీసేవే.జార్జ్ ఆర్వెల్ అన్నట్లుగా రాజకీయ భాష అబద్ధాలను సత్యంగా అనిపించేలా, హత్యను గౌరవనీయంగా కనిపించేలా, గాలికి దృఢమైన రూపాన్ని కలిగించేలా చేయగలదు. ఈ భాష పట్ల స్పృహ కలిగి ఉండటం నేటి అవసరం. అలాగే "అనంత జ్ఞానానికి ద్వారం తెరవడం మాత్రమే కాదు, అనంత తప్పిదాలకు హద్దు విధించడం" కూడా ఇవ్వాళ అత్యంత అవసరమైన అంశం.

## ఆగస్ట్ 15 స్పెషల్ : బ్రిటీష్ కాలంలో భారతదేశానికి ఓ జెండా ఉంది.. అది ఎలా ఉంది.. ఎవరు తయారు చేశారో తెలుసా..!

### బ్రిటిష్ రాజ్ జెండా

వందేమాతరం ఉద్యమం సమయంలో ఒక పతాకాన్ని 1906 ఆగస్టు 7న స్వాతంత్ర్య సమరయోధుడు శచీంద్ర ప్రసాద్ తయారుచేశారు. దీన్ని వందేమాతరం జెండా, కలకత్తా ఫ్లాగ్ అని పిలిచేవాళ్లు. ఈ జెండా మూడు సమభాగాలుగా ఉంటుంది. పైభాగం ఆకుపచ్చ రంగుతో ఉంటుంది. ఇందులో ఎనిమిది తామరపూలు ఉంటాయి. మధ్యలో పసుపు రంగు ఉంటుంది. ఇందులో హిందీలో రాసిన వందేమాతరం కనిపిస్తుంది. కింది భాగంలో అటు ఇటు సూర్యచంద్రుల బొమ్మలు ఉంటాయి.

కలకత్తా ఫ్లాగ్లో కొన్ని మార్పులు చేసి 1907, ఆగస్టు 22న జర్మనీలో మేడమ్ భికాజీ కామా ప్రదర్శించారు. ఇందులో కమలాలకు బదులు ఏడు నక్షత్రాలు పెట్టారు.1917లో హోంరూల్ ఉద్యమం టైంలో అనీబిసెంట్, లోకమాన్య తిలక్ కలిసి ఒక జెండా తయారుచేశారు. ఈ జెండాలో అడ్డంగా ఐదు ఎరుపు, నాలుగు ఆకుపచ్చ గీతలు ఉన్నాయి. జెండా పైభాగంలో ఎడమ పక్కన బ్రిటిష్ యూనియన్ జాక్ ఉంటుంది. దానికి కిందిభాగంలో పై నుంచి కిందకు ఏడు నక్షత్రాలు ఉంటాయి. అలాగే జెండాకు కుడివైపు సూర్య, చంద్రుల బొమ్మలు ఉంటాయి.

1921లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ఒక జెండాను గాంధీజీ ప్రదర్శించారు. దీన్ని తయారుచేసింది మన తెలుగువాడైన పింగళి వెంకయ్య. ఈ జెండా కూడా మూడు సమభాగాలుగా ఉంటుంది. పైభాగంలో తెలుపు, మధ్యలో ఆకుపచ్చ, కింద ఎరుపు రంగు ఉంటాయి. మూడు భాగాలను కలుపుతూ రాట్నం ఉంటుంది.

### పింగళి మొదటి జెండా

1931లో జాతీయ పతాకంలో కొన్ని మార్పులు చేశారు. ఇందులో ఎరుపు బదులు కాషాయం వాడారు. దీన్ని పై భాగంలో ఉంచారు. అలాగే తెలుపును మధ్యలోకి, ఆకుపచ్చను కింది భాగంలోకి చేర్చారు. మూడు రంగులను కలుపుతూ ఉన్న రాట్నాన్ని ఈ జెండాలో కేవలం మధ్యలోని తెలుపు భాగంలో మాత్రమే ఉంచారు. అలాగే రాట్నం డిజైన్ కూడా మార్చారు.

ఇప్పుడు మనం ఎగరేస్తున్న జాతీయ జెండాకు 1947 జులై 22న స్వతంత్ర భారతావని కోసం రాజ్యాంగ సభ ఆమోదించింది. ఇందులో అంతకు ముందటి జెండాలోని రంగులు, వాటి స్థానాలు అట్లనే ఉంచారు. మధ్యలో మాత్రం రాట్నానికి బదులు అశోక చక్రం పెట్టారు.

## జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే అసహ్యం వేస్తోంది: అయ్యన్నపాత్రుడు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: పులివెందులలో ఓడారని జగన్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే అసహ్యం వేస్తోందన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అరాచకాలు చేశారని ఆరోపించారు. నామినేషన్లు కూడా వేయనీయకుండా పాలించారని చెప్పారు.



"పులివెందుల ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు ఎక్కడిది? ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలు బాధాకరం. ప్రజాస్వామ్యవాదులంతా ఆ వ్యాఖ్యలను ఖండించాలి.

సెప్టెంబర్ 17 లేదా 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి. జగన్, వైకాపా నేతలు ఇకనైనా అసెంబ్లీకి రావాలి. సమస్యలు అడగాల్సిన బాధ్యత ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాలకు వస్తారో? రారో ముందే స్పష్టత ఇవ్వాలి. వైకాపా అసెంబ్లీకి రాకుండా ప్రశ్నలు ఎందుకు వేస్తోంది? ప్రశ్నలు అడిగి సభకు రాకుండా సమయాన్ని వృథా చేస్తోంది. అసెంబ్లీకి రాకుండా ప్రశ్నోత్తరాలకు ప్రశ్నలు పంపుతామంటే కుదరదు. వస్తామంటే వైకాపాకు 2 ప్రశ్నలు కేటాయిస్తాం. రాకపోతే ఆ 2 ప్రశ్నలు ఇతర పార్టీలకు ఇచ్చేస్తాం" అని అయ్యన్నపాత్రుడు తెలిపారు.

## రాహుల్‌గాంధీ రాజీనామా చేస్తే..

మొదటి పేజీ తరువాయి

రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నాం.బెంగాల్‌లో డైమండ్ హార్బర్‌నియోజకవర్గంపై, యూపీలో అఖిలేష్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంపై మాకు అనుమానాలున్నాయి. ఓడిపోతే ఈవీఎంల మీద బురదజల్లి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థలను కాంగ్రెస్ గౌరవించడం లేదు. ఆరోపణలు చేసే ముందు శాస్త్రీయంగా వ్యవస్థల మీద అధ్యయనం చేయాలి. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు నిర్వహించాలి. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే కేసీఆర్ ఎట్లా ఓడిపోతారు. బంగ్లాదేశ్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో గోడ కట్టాలన్న ప్రతిపాదనను మమత బెనర్జీ తిరస్కరించారు. సరిహద్దు గోడ లేకపోవడం వల్లే బెంగాల్ ద్వారా చొరబాటు దారులు దేశంలోకి ప్రవేశిస్తున్నారు. కేటీఆర్‌కు ఎండ దెబ్బ కొట్టి తిక్క తిక్కగా మాట్లాడుతున్నారు. కోర్టు తీర్పులు భాజపాకి ఎందుకు చెంప పెట్టు అవుతాయి. ఎమ్మెల్సీల రద్దుపై తుది తీర్పు ఉంది. తుది తీర్పు వచ్చాక చెంప దెబ్బ ఎవరికి తగులుతుందో చూద్దాం" అని రఘునందన్‌రావు అన్నారు.

## బాలికపై అత్యాచారం, హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష

మొదటి పేజీ తరువాయి

నల్గొండ: మైనర్ బాలికపై అత్యాచారం చేయడంతో పాటు హత్యకు పాల్పడిన కేసులో నిందితుడికి పోక్సో చట్టం కింద కోర్టు ఉరిశిక్ష విధించింది. 2013లో నిందితుడు మోహమ్మీ ముకట్టము, 12 ఏళ్ల బాలిక నల్గొండలోని ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను హత్య చేసి మృతదేహాన్ని కాలువలో పడేశాడు. దీనిపై వన్‌టౌన్ పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం, హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరగగా, నేడు పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తుదితీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితుడికి ఉరి శిక్షతో పాటు రూ.1.10 లక్షల జరిమానాను విధించారు.

## ఆ 65 లక్షల మంది వివరాలు బయటపెట్టాలి..

మొదటి పేజీ తరువాయి

బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అయితే.. ఆ 65 లక్షల మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. అదేవిధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది.

బిహార్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు లో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. "ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారు" అని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడించలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు ఈసీ వెల్లడించింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది.

ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది. వార్తాపత్రికలు, రేడియో, టీవీ మాధ్యమాల ద్వారా దీనిపై ప్రచారం కల్పించాలని చెప్పింది. తన ఆదేశాలపై తీసుకున్న చర్యలపై ఆగస్టు 22లోగా నివేదికను దాఖలు చేయాలని ఆదేశిస్తూ.. విచారణను వాయిదా వేసింది.

# మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

**అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే ఈ దుస్థితి**

**ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే కారణం**

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్, హరీష్ రావు**

వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు- దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, కేవలం ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం -0.44శాతం ఉండగా, జాతీయ సగటు-2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో -0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా 1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం తగ్గుదల మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీ-ఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం

# నీటి వనరుల సంరక్షణతోనే భూగర్భ జలాలు పెరుగుతాయి

మొదటి పేజీ తరువాయి

ఎగువన నుంచి వస్తున్న వరదతో పాటు.. రాష్ట్రంలో పడుతున్న వర్షపు నీటిని సమర్థంగా రిజర్వాయర్లకు మళ్లించడంలో ప్రభుత్వం సక్సెస్ అయింది. హంద్రీ-నీవా ద్వారా రాయలసీమలో ప్రాజెక్టులు నింపాం. ఇకపై వెలుగోడు, ఉత్తరాంధ్ర, గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులపై దృష్టి సారిస్తాం. నీటిని ఒడిసి పట్టి ప్రాజెక్టులను ఏ విధంగా నింపామో.. ఇదే విధంగా గ్రామాల్లోని చెరువులను కూడా నీటితో నింపుకోవాలి. సాగు నీటి కాల్వలను, పంట కాల్వలను పరిరక్షించుకోవాలి. చెరువులు, కాల్వలను పరిరక్షించే పనుల్లో సాగు నీటి సంఘాలు భాగస్వామ్యం కావాలి. రైతుల భాగస్వామ్యం కోసమే సాగునీటి సంఘాలు పెట్టాం. కృష్ణా, గోదావరి నదుల్లో పెద్ద ఎత్తున నీరు సముద్రంలోకి వెళ్తోంది. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నా.. వరదలు వస్తున్నా.. కొన్ని ప్రాంతాల్లో ఇంకా వర్షాభావ పరిస్థితులున్నాయి. రాష్ట్రంలో 17 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఈ పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి నీరు చేరేలా చూడాలి. ప్రతి ఎకరాకు నీరు అందించేలా నీటి నిర్వహణ చేసుకోవాలి. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిగా నింపుకోవాలి. రాష్ట్రంలో మొత్తంగా 38 వేల మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా భారీ ఎత్తున నీటిని నిల్వ చేసుకోవచ్చు. రైతుల కోసం, నీటి నిర్వహణ, పరిరక్షణ కోసం సాగునీటి సంఘాల వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీన్ని అదే స్ఫూర్తితో సాగునీటి సంఘాలు పని చేయాలి." అని చంద్రబాబు సూచించారు.

నీటి నిర్వహణపై జిల్లాల వారీ రేటింగ్ ఇస్తాం

"రాష్ట్రంలో చెరువులు, కాల్వలు, చెక్ డ్యాముల పరిస్థితిని సాగు నీటి సంఘాలు పరిశీలించాలి. సాగునీటి సంఘాలకు ఆయకట్టు ప్రాంతాలే కాకుండా.. క్యాచ్మెంట్ ఏరియా బాధ్యతలను అప్పగిస్తాం. నీటి వనరుల సంరక్షణ నిమిత్తం ఏమైనా చర్యలు తీసుకోవాల్సి వస్తే.. అధికారులతో సమన్వయం చేసుకోవాలి. వచ్చే 10-15 రోజుల్లోగా చెరువలకు, కాల్వలకు, చెక్ డ్యాములకు మరమ్మత్తులు చేయాల్సి వస్తే త్వరితగతిన పూర్తి చేయాలి. వర్ష కాలంలో పడే నీటిని చెరువుల్లో నింపాలి. కాల్వల్లో పూడిక తీయాలి, పంట కాల్వల నిర్వహణ సరిగా ఉండాలి, వరద నీటి పారుదలకు ఇబ్బంది లేకుండా కాల్వల నిర్వహణ చేపట్టాలి. చెరువులు, కాల్వలను ఏర్పాటు చేసుకోవడం ఎంత ముఖ్యమో.. నిర్వహరణ చేపట్టడమూ అంతే ముఖ్యం. గత ప్రభుత్వంలో కనీసం షట్టర్లు, గేట్ల నిర్వహణ కూడా సరిగా చేయలేదు. కాంట్రాక్టర్లు వాటిని సరి చేయడానికి ముందుకు రాలేదు. అలాంటి పరిస్థితి ఎప్పుడూ ఉండకూడదు. షట్టర్ల రిపేర్లు అనే మాటే ఉండకూడదు. అన్ని చెరువులు, లాకులు, కాల్వలు చెక్ చేసుకోవాలి. అవి సరిగా పని చేస్తున్నాయా లేదా అనేది కూడా చూడాలి. నీటి నిర్వహణపై జిల్లాల వారీగా రేటింగ్స్ ఇస్తాం. ఇరిగేషన్ శాఖలోని ఇంజనీరింగ్ వ్యవస్థను రీ-ఆర్గనైజ్ చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# జగిత్యాల జిల్లా లో ఇండియన్ పోలీస్ మెడికల్ కి ఎంపిక

## ఏ ఎస్ ఐ అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్**

పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను కేంద్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిషాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కి ఎంపిక అయన ఇద్దరు పోలీస్ అధికారులు. ఇండియన్ పోలీస్ మెడల్ కి ఎంపిక అయిన పోలీస్ అధికారులను అభినదించిన జిల్లా ఎస్పీ. విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్. తెలిపారు.పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను కేంద్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిషాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కి ఎంపిక అయన స్పెషల్ బ్రాంచ్ ఏ ఎస్ ఐ రాజేశుని శ్రీనివాస్, మల్యాల పోలీస్ స్టేషన్లో ఏ ఎస్ ఐ గా విదులు నిర్వహిస్తున్న రుద్ర కృష్ణకుమార్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా 11 మంది పోలీస్ అధికారులకు ఇండియన్ పోలీస్ మెడల్ రాగా జిల్లా నుండి ఇద్దరు పోలీసు అధికారులు ఎంపిక కావడం



అభినందనీయ విషయమని అన్నారు. రాజేశుని శ్రీనివాస్ 1989 లో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరి 2012 లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి మరియు 2019 లో ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందినారు. 2012 సంవత్సరంలో రాష్ట్ర పోలీసు సేవా పథకంకు మరియు 2019 లో ఉత్తమ సేవా పథకం కు ఎంపిక కావడం జరిగింది. 36 సంవత్సరాలు గా ఎలాంటి రిమార్క్ లేకుండా పోలీస్ డిపార్ట్మెంట్ కు చేస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చే



ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక కావడం జరిగింది. రుద్ర కృష్ణ కుమార్ 1989 లో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరి 2017 లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి మరియు 2021 లో ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందినారు. 2022 సంవత్సరంలో రాష్ట్ర పోలీసు సేవా పథకం కు ఎంపిక కావడం జరిగింది. 36 సంవత్సరాలు గా ఎలాంటి రిమార్క్ లేకుండా పోలీస్ డిపార్ట్మెంట్ కు చేస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చే ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక కావడం జరిగింది.

# ఆమనగల్ మున్సిపాలిటీలో. బీసీ హాస్టల్ శిలాఫలకం ఆవిష్కరణలో ప్రోటోకాల్ కు విరుద్ధం.

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలలో ప్రోటోకాల్ కు విరుద్ధంగా పాటిస్తే అడ్డుకుంటామని హెచ్చరించడం జరిగింది. ప్రోటోకాల్ విషయంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పై కలెక్టర్ కు ఫిర్యాదు మరియు గవర్నర్ కి కూడా ఫిర్యాదు చేస్తాం.. గురువారం అమంగల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ మాజీ జెడ్పిటిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండే హరి ప్రసాద్. మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ప్రభుత్వ కార్యక్రమంలో ప్రోటోకాల్ కు



విరుద్ధంగా మాజీ జెడ్పీ చైర్మన్ బాలాజీ సింగ్. పేరు పెట్టడం శిలాఫలకంలో ఈ హోదాలో ఆయన పేరు పెట్టడం జరిగింది అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తడం జరిగింది ఎమ్మెల్యే. అధికారులపై ఒత్తిడి తెచ్చి పెట్టించడం జరిగిందా అని అధికారులను ప్రశ్నించడం జరిగింది. మరోసారి ఇలాగే జరుగుతే ఎక్కడికక్కడ అడ్డుకుంటాము అని హెచ్చరించడం జరిగింది . ఆయన పదవిపోయి సంవత్సరం కానోస్తుంది కానీ ఆయన పేరు పెట్టడం ప్రోటోకాల్ కు విరుద్ధంగా ఉంది అని స్థానిక నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు . ఫుట్ కార్పొరేషన్ డైరెక్టర్ పేరు లేకుండా ప్రోటోకాల్ పాటించకుండా అధికార పార్టీ ఎమ్మెల్యే. తన చెంచాగిరిల పేర్లు పెట్టడం సరైనది కాదు దీనిని మరోసారి ఇలాగే జరుగుతే ఎక్కడికక్కడ అడ్డుకుంటామని తీవ్రంగా ధ్వజమెత్తడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ మాజీ కౌన్సిలర్ చెన్నకేశవులు. పద్మ ప్రశాంత్. రవి రాథోడ్. తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు

- మంత్రులు పొంగులేటి తుమ్మల
- సీ ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష

**జనసముద్రం న్యూస్ ఆగస్ట్:14 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ కూడా ప్రాణ నష్టం ఆస్తి నష్టం సంభవించకుండా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా రూ కోటి చొప్పున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అవసరమైన చోట ఈ నిధులను వెచ్చించాలని ఇంకనూ అవసరమైతే నిధులు కేటాయిస్తామని నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్చలు తీసుకోవాలన్నారు సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు సెలవులో ఉన్న అధికారులు సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు లోతట్టు ప్రాంతాలు వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు రైల్వే లైన్లు లోలెవెల్ బ్రిడ్జీలు కాజ్వేలు లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు




తీసుకోవాలని అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లైతే తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని రోడ్లు తెగిపోయిన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండాసాధారణ జన జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ స్థాయిలోనే వర్షపాతం నమోదవుతున్నప్పటికీ చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామం లో గరిష్టంగా 125 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనదని తెలిపారు అయినప్పటికీ ఎటువంటి పంట నష్టం ఆస్తి నష్టం లేదా వరద ప్రభావం ఇప్పటివరకు సంభవించలేదని పేర్కొన్నారు క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ మరియు వ్యవసాయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారని తెలిపారు ప్రతి గంటకు పరిస్థితిని సమీక్షిస్తున్నారని కలెక్టర్ తెలిపారు అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు తక్షణ స్పందన కోసం జిల్లాలో విస్తృత ఏర్పాట్లు చేశామని వివరించారు జిల్లా లో భద్రాచలంలో ఎన్డిఆర్ఎఫ్ బృందం పాల్వంచలో ఎస్టిఆర్ఎఫ్ బృందం అలాగే కొత్తగూడెం డివిజన్ పరిధిలోని చాతకొండ పోలీస్ బెటాలియంలో 100 మంది శిక్షణ పొందిన సిబ్బంది సిద్ధంగా ఉన్నారని చెప్పారు వరంగల్ లో వచ్చిన వరదలకు ప్రజలకు సహాయం అందించేందుకుగాను పాల్వంచ ఎస్డిఆర్ఎఫ్ బృందం పంపించామని తెలిపారు అదేవిధంగా రోపులు లైఫ్ జాకెట్లు టార్చ్ లైట్లు హ్యాండ్ మైకులు వంటి అత్యవసర పరికరాలు జిల్లా మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు వివరించారు ఫైర్ శాఖ వద్ద 2 బోట్లు పోలీస్ శాఖ వద్ద 5 బోట్లు మొత్తం7బోట్లు జిల్లాలో మోహరించబడి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు ఎటువంటి విపత్తు పరిస్థితులు తలెత్తినా జిల్లా పరిపాలనా యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని కలెక్టర్ వివరించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ జడ్పీ సీఈవో నాగలక్ష్మి సి పి ఓ సంజీవరావు వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఓ ఎస్ డి వెంకటరమణ ఏవో అనంత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# గుట్టుగా గుట్ట రాళ్లు తరలిస్తున్న ట్రాక్టర్ చోదకుడు

**జనసముద్రం రామకృష్ణాపూర్ జూలై 14**



ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టనుండి బండరాళ్లను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ ను పట్టుకున్న రామకృష్ణాపూర్ పోలీసులు.బొక్కలగుట్ట గ్రామసమీపంలో గల గుట్టనుండి పెద్ద మొత్తంలో బండరాళ్లను సంబంధిత శాఖ వారి అనుమతులు లేకుండా,ఒళ్లెపు వెంకటేష్ అనే వ్యక్తి తన ట్రాక్టర్ లో నింపుకొని అక్రమంగా తరలిస్తున్నాడనే సమాచారం మేరకు ఆ వ్యక్తిని పట్టుకొని, ట్రాక్టర్ తో సహా అతన్ని మందమర్రి ఎమ్.ఆర్.వో ముందు ప్రవేశపెట్టినట్లుగా ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి విచ్చిన్నం అయ్యే పనులు ఎవరు చేసిన సహించేది లేదని, ఎవరైనా అలాంటి పనులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సీసీ కెమెరాల చోరుడు అరెస్ట్

- సీ సీ - కెమెరా ఫుటేజీ ఆధారంగా దొంగను పట్టుకున్న పోలీసులు.

**జన సముద్రం రామకృష్ణాపూర్ జూలై 14**




బొక్కలగుట్ట గ్రామసమీపంలో గల అడవిలో జంతువుల కదలికలను గుర్తించేందుకు అటవీశాఖ అధికారులు కెమెరాలను అమర్చి తద్వారా జంతువుల కదలికలను గుర్తిస్తామని,అలా అడవిలో చెట్లకు అమర్చిన రెండు కెమెరాలను గత నెలలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుపోయారని రెండు కెమెరాల విలువ సుమారుగా 40,000/- వేల రూపాయల వరకు ఉంటుందని బీట్ అధికారి మోటపలుకుల శ్రీనివాస్ ఇచ్చిన దరఖాస్తు మేరకు రామకృష్ణాపూర్ ఎస్ ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం ప్రారంభించినారు. దర్యాప్తులో భాగంగా బొక్కలగుట్ట గ్రామంలో గల పలు సీసీ కెమెరాలను క్షుణ్ణ%శీ%గా పరిశీలించగా,అట్టి సీసీ కెమెరాల ఫుటేజీలో సంద్ర రవీందర్ అనుమానస్పదంగా కనపడగా,ఎస్ ఐ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు అట్టి దొంగను చాకచక్యంగా పట్టుకొని,అతని వద్ద నుండి దొంగలించబడిన రెండు కెమెరాలను స్వాధీనం చేసుకోని అతన్ని కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ ఐ తెలిపారు.దొంగను పట్టుకున్న కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ను ఈసందర్భంగా ఎస్ ఐ రాజశేఖర్ ప్రత్యేకంగా అభినందించారు.

# తొట్టెల ఊరేగింపు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల కి ఆహ్వానం

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.15) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ పట్టణంలో ఈనెల 17వ తేదీన బోనాల పండుగ సందర్భంగా రాయల్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తొట్టెల ఊరేగింపు కార్యక్రమానికి రావాల్సిందిగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవరుప్పల పృథ్వీ రాజ్,వేముల శ్రీకాంత్,ఉట్కూరు నాని తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ ఫోక్సో కోర్టు సంచలన తీర్పు బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి ఉరిశిక్ష

- 13 ఏళ్ల తర్వాత నిందితుడిని ఉరిశిక్ష
- చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది అని సినిమాలో వినడమే కానీ
- మొట్టమొదటిసారి నల్గొండ జిల్లా పోలీసులను చూస్తే నమ్మకం కలిగింది
- పోలీసుల ముందే కంటతడి పెట్టుకున్న కుటుంబ సభ్యులు
- నిందితుడిని ఉరిశిక్ష విధించి తమ అత్యాచారానికి గురిఐ మరణించిన కూతురికి న్యాయం చేశారు





**జన సముద్రం న్యూస్ ఆగస్టు 15 నల్గొండ జిల్లా**

నల్గొండ ఫోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది మైనర్ బాలికపై లైంగిక దాడి చేసి ఆపై హత్య చేసిన నిందితుడికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది నల్గొండ జిల్లా కేంద్రంలో 2013 ఏప్రిల్ 28న వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 ఏళ్ల మైనర్ బాలికపై మన్యం చెల్క. హైదర్ ఖాన్ గూడలో అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో నిందితుడు మహమ్మద్ ముక్రమ్ ను పోక్సో కోర్టు ఇన్చార్జి న్యాయమూర్తి రోజా రమణి ఉరిశిక్షకు తీర్పు ఇచ్చారు. జరిమానగ లక్ష పదివేల రూపాయలు కట్టాలని ఆదేశించారు పోలీసుల ముందే కంటతడి పెట్టుకున్న కుటుంబ సభ్యులు నిందితుడికి ఉరిశిక్ష విధించి తమ అత్యాచారానికి గురిఐ మరణించిన కూతురికి న్యాయం చేశారని న్యాయస్థానం మరియు పోలీస్ వ్యవస్థ పై పూర్తి నమ్మకం కలిగిందని ఈ తీర్పు పై బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు తమ కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తపరిచారు ఈ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుకు గౌరవిస్తూ జిల్లా పోలీస్ అధికారులకు న్యాయమూర్తులకు బాలిక కుటుంబ సభ్యులు ఘన సన్మానం చేశారు

# వంగూరు మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు**



మండల కేంద్రంలో శ్రీ గెల్వాలాంబ మాత అమ్మవారి బోనాల జాతర సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు ...అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ రావు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి నారాయణరావు ప్రవీణ్ రెడ్డి సురేష్ ఎల్లయ్య గౌడ్ మాజీ వైసీపీ నరసింహారెడ్డి కోఆప్షన్ మెంబర్ అమిద్ మధు శ్రీపతిరావు నారాయణ చంద్రయ్య నాయకులు కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎస్.కె మైక్రో ఫైనాన్స్ పేరుతో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పెద్ద ఎత్తున మోసం చేసిన వ్యక్తి అరెస్టు, రిమాండ్ కు తరలింపు

- జిల్లాలో దాదాపు 300 మంది కి ఉద్యోగాల పేరుతో మోసం.
- జిల్లా వ్యాప్తంగా 16 కేసులు నమోదు.
- నిందితుని వద్దనుండి 9 లక్షల నగదు,10.7 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం.
- ఐదు మొబైల్ ఫోన్లు, ఒక ఖరీదైన వాచ్, రెండు కార్లు స్వాధీనం
- ఐదుగురు అరెస్టు.
- ఎన్ఆర్ఐ అంటూ, సామాజిక సేవ పేరుతో ప్రముఖులతో పరిచయాలు చేసుకొని వందల మందిని బురిడీ కొట్టించిన నిందితుడు.
- చాకచక్యంగా పట్టుకున్న ఆదిలాబాద్ జిల్లా పోలీసులు.
- పాత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

**ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ ఆగస్టు 15**




అదిలాబాద్ జిల్లాలోని ఎందరో నిరుద్యోగుల వద్ద ఉపాధి ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ డబ్బులు వసూలు చేసిన జాదవ్ కృష్ణ అలియాస్ జవాడే కృష్ణ ను ఎట్టకేలకు అదిలాబాద్ పోలీసులు పట్టుకున్నారు నిందితుని వివరాలు జవాడే కృష్ణ ఏ జాదవ్ కృష్ణ (38) %o/శీ% శేషారావు, సోనాయి కాంప్లెక్స్, బారామతి, పూనా, మహారాష్ట్ర. పుట్టిన స్థలం : శంకర్గూడ గ్రామం, ఇంద్రవెల్లి మండలం. మైక్రో ఫైనాన్స్ లో మరియు ప్రభుత్వ ఆసుపత్రుల నందు అంగన్వాడీల నందు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని వందల మందిని మోసం చేసిన ప్రధాన నిందితుడు జవాడే కృష్ణ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. బుధవారం స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ వివరాలను వెల్లడించారు, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలను మోసం చేసిన వ్యక్తులను ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, ప్రతి ఒక్కరూ చట్టప్రకారం శిక్ష అర్హులని, అమాయక సాధారణ ప్రజలను బురిడీ కొట్టించి ఉద్యోగాలు ఇస్తానంటూ డబ్బులు వసూలు చేసి, జల్సాలకు తిరుగుతూ ఖర్చు చేసి, సామాజిక సేవ పేరుతో ప్రముఖుల పరిచయాలతో ప్రచారం చేసుకుని, ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 300 మందిని మోసం చేసిన జవాడే కృష్ణను అరెస్టు చేయడం జరిగిందని, ప్రజలను మోసం చేసిన ఎవరిని విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు. నిందితునిపై ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 16 కేసులు నమోదయి, ఉట్నూర్ లో - 3, ఇంద్రవెల్లిలో - 3, నార్నూర్లో - 2, మావల లో - 3, ఆదిలాబాద్ వన్ టౌన్ లో - 2, జైనథ్ లో - 3, చొప్పున దాదాపు 16 కేసులు నమోదు అయిన విషయాన్ని తెలియజేశారు. వివరాలలో 2024 సంవత్సరం డిసెంబర్ నందు ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నందు, ఉట్నూరు నందు ఎన్నారై అంటూ ఎస్కే మైక్రో ఫైనాన్స్ పేరుతో కార్యాలయాలను ప్రముఖులతో ప్రారంభించి తన నేర పద్ధతిని ప్రారంభించాడు. మైక్రో ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగాలు ఇప్పిస్తాను అని జిల్లావ్యాప్తంగా రెండు కార్యాలయాలలో దాదాపు 300 మంది వద్ద 20 వేల రూపాయల మెంబర్షిప్ తీసుకుని ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని చెప్పి మోసం చేయడం జరిగిందని, అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల నందు స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం మరియు అంగన్వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తానని కొంతమంది వద్ద డబ్బులను తీసుకోవడం చేసి మోసం చేయడం జరిగిందని తెలిపారు. మొదటగా ఈ రెండు కార్యాలయాల్లో ఐదుగురు ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవడం వారి ద్వారా నగదు రూపంలో ఒక్కొక్కరి వద్ద 20 వేల రూపాయలను తీసుకొని దాదాపు జిల్లా వ్యాప్తంగా 54 లక్షలు అదే విధంగా ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగాల పేరుతో 15 లక్షలు వసూలు చేసి మొత్తం 69 లక్షల ఇప్పటివరకు జరిగిన వసూలు చేసినట్టు విచారణలో తేలిందని తెలిపారు. ఈ డబ్బు అంతా భవిష్యత్తులో దొరకకుండా నగదు రూపంలో స్వీకరించడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ నుండి ఆరు నెలల పాటు ఈ కార్యక్రమాలు చేసి ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో బాధితులు తరచూ అడుగుతూ ఉండడంతో జులై నెల మొదటి వారంలో తన సొంత గ్రామం శంకరగుడా నందు తొమ్మిది లక్షల నగదు మూడు లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు దాచి, 15 లక్షల నగదు తో పారిపోవడం జరిగింది. అప్పటినుండి జిల్లా పోలీస్ యంత్రాంగం అతనిని అన్వేషిస్తూ బుధవారంరోజు పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఇతని వద్ద నుండి దాదాపు తొమ్మిది లక్షల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, 5.5 తులాల ఉంగరాలు, 1.2 తులాల బంగారు కాయిన్స్. 4 తులాల బంగారు చైన్ (3 చైన్లు). మొత్తం 10.7 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజల దగ్గర దోచుకున్న డబ్బులతో బంగారు ఆభరణాలు, కారు కొన్నట్లు తెలిపారు. ప్రజల వద్ద నుండి విడతలవారీగా మోసం చేసి తీసుకున్న డబ్బులలో ఆరు లక్షలు ఆదిలాబాద్ లో ఒక ప్రైవేటు హోటల్ యజమానికి. ఆరు లక్షల నాగపూర్ నందు గల భవన యజమానికి. 3.5 లక్షలు ఆదిలాబాద్ ఉట్నూర్ కార్యాలయాలకు. 2.1 లక్షలు తమ్ముని అవసరాల నిమిత్తం. మిగిలినవి జల్సాలకు తప్పించుకోవడానికి ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. తమ్ముడు జవాడే గోపాల్ (అరెస్టు) మిగిలిన ఐదుగురు ఏజెంట్ల వివరాలు ఆత్రం నారాయణ(అరెస్టు), దాకురే శత్రుఘన్(అరెస్టు), మధ్యవర్ ఆదినాథ్(అరెస్టు), ఆత్రం రాహుల్(పరారీ), మిశ్రమ ప్రహ్లాద్(పరారీ). ముఖ్యంగా ఎన్నారై పేరుతో, సామాజిక సేవ చేస్తానంటూ భారీ ఎత్తున ప్రజలను మోసం చేసి తప్పించుకు తిరుగుతున్న నిందితున్ని జిల్లా పోలీసులు పట్టుకుని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. బాధితులు ఇంకా ఎవరైనా ఉన్నట్లయితే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపిఎస్, ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్, ఐటీ కోర్ ఎస్సై గోపికృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలన

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.15) జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరు అయినా ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ పేదలకు,గూడు లేనివారికి సొంతింటి కలను నిజం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం' ఇందిరమ్మ ఇండ్లు (ఇందిరమ్మ ఇండ్లు పథకం)ఈ పథకం ద్వారా రాష్ట్రంలో నిరుపేదలైన,సొంత ఇల్లు లేని వారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం లేదా ఇంటి స్థలంతో పాటు ఆర్థిక సాయం అందిస్తున్నాం అని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టమకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇంటి నిర్మాణం పనులను పరిశీలిస్తున్నాం అని,సంబంధిత మేస్త్రికి ఇంటి నిర్మాణం అందంగా కనిపించేలా కట్టాలని,నాణ్యమైన సిమెంట్ తో పది కాలాలు ఉండేలా నిర్మాణం చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా పేద ప్రజల ఇంటి కల సహకారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తోటకూర వజ్రేష్ యాదవ్ కి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,మాజీ సహకార బ్యాంక్ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ వెంకట్ ముదిరాజ్,మొయినార్టీ అధ్యక్షులు ఫరూక్,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు,ఎస్సీ శ్రీనివాస్,ఎస్సీ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్,నాయకులు సిరాజ్,ఖయ్యూం,రఫిక్,సల్మాన్ రాజు, రమేష్, నరేష్, ఎన్ఎఫ్సి నగర్ మల్లేష్,రామాంజి,నరేష్ వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ లో నూతన ఎంఎస్ బేకరీ ప్రారంభోత్సవం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.15) జనసముద్రం న్యూస్**





ఘట్కేసర్ మున్సిపల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎస్ బేకరీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్,సహకార బ్యాంక్ చైర్మన్ సింగిరెడ్డి రాం రెడ్డి.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ముందుగా ఎంఎస్ బేకరీ వారికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఎంఎస్ బేకరీ నిర్వాహకులు పట్టణ ప్రజలకు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు నాణ్యమైన తిను బండరాలను అందించాలని,ఎలాంటి చెడ్డ పేరలేకుండా వ్యాపారంలో ముందుకు వెళ్తున్నారని ఈ సందర్భంగా వారికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ,మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,మాజీ సహకార బ్యాంక్ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ వెంకట్ ముదిరాజ్, మొయినార్టీ అధ్యక్షులు ఫరూక్,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు,ఎస్సీ శ్రీనివాస్,ఎస్టి సెల్ అధ్యక్షులు సురేష్ నాయక్,ఎస్సీ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్,నాయకులు సిరాజ్, ఖయ్యూం, రఫిక్, సల్మాన్ రాజు, రమేష్, నరేష్, ఎన్ఎఫ్సి నగర్ మల్లేష్,రామాంజి,వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.15) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**



హైదరాబాద్ పెద్దఅంబర్పేట్ ఎస్ఎన్ఆర్ కలా కన్వెన్షన్ లో పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన ఆరాల ఆంజనేయులు కుమార్తె వివాహం ఘట్ కేసర్ లోని జే.కే కన్వెన్షన్ లో హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ సోదరి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపిటిసి మన్నె బాలరాజు,నాయకులు సంకూరి కృష్ణ,పాలకూర జంగయ్య గౌడ్,కలకొండ జయప్రకాష్ గుప్తా,చినాల జంగయ్య యాదవ్,రంగోల్ల వంశీ ముదిరాజ్,వరిగంటి శ్యామ్ గౌడ్,రంగోల్ల సతీష్ ముదిరాజ్,కొరిమిళ్ళ శ్రీకాంత్ రెడ్డి,కుంచారపు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మాత పోచమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొని - మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు:

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు**



ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గం లోని కల్వకుర్తి పట్టణంలోని శ్రీమాతా పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మరియు బోనాల కార్యక్రమాలలో పాల్గొన్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు శ్రీశైలం గుప్తా సత్యం మాజీ వైస్ చైర్మన్ గోవర్ధన్ గుప్తా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడు కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, మాజీ వైసీపీ వెంకటయ్య గౌడ్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భావాండ్ల మధు, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ శ్రీధర్ భగత్ సింగ్ ప్రదీప్ ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఓపెన్ జిమ్ ప్రజల సౌకర్యార్థం వేరే చోటు వినియోగించే విధంగా ఏర్పాటు చేయాలి

- కమిషనర్ కి వినతి పత్రం అందచేసిన మాజీ ఏఎంసి డైరెక్టర్ మొహమ్మద్ ఖాళీద్ హుస్సేన్

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు 14**



మోడల్ చెరువులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ నిరుపయోగంగా ఉంది దానిని ప్రజలు ఉపయోగించే విధంగా వేరే చోటు కి ఏర్పాటు చేయడం గురించి హుజురాబాద్ పట్టణంలో 2,17, వార్డుల అనుసంధానంగా గతంలో ప్రభుత్వం మోడల్ చెరువులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు. కానీ ఎప్పటికీ అందులో నీళ్లు ఉండడం వలన ఎవరికి ఉపయోగం లోకి రావడం లేదు. మోడల్ చెరువులో ఉన్న ఓపెన్ జిమ్ సామాగ్రిని జనవాసం లో మార్చి ప్రజలకు ఓపెన్ జిమ్ 2,17, వార్డుల వినియోగించే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు

# ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.15) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ పట్టణానికి చెందిన బొల్లు ఎల్లేష్ ప్రమాదవశాత్తు కాలు విరిగినందున చికిత్స నిమిత్తం రూ.80,000/-వేల రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,హెూలీయ దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టంటం జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.15) జనసముద్రం న్యూస్**



వలిగొండ చిట్యాల ఆర్ అండ్ బీ రోడ్డును టేకులసోమారం,అక్కంపల్లి వద్ద అధికారులతో పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు గుంతలు ఏర్పడి ప్రయాణీకులకు ఇబ్బంది ఏర్పడుతుందని వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయాలని,తక్షణం చర్యలు తీసుకోవాలని నియోజకవర్గంలో ఎక్కడ సమస్య ఉన్న పరిష్కరించాలని,ప్రస్తుతం అధిక వర్షాలున్న నేపథ్యంలో వర్షాలు ముగిసిన వెంటనే పనులు చేపట్టాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు.

# విజ్ఞాన్ లో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు 14 హుజూరాబాద్**



హుజూరాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో గురువారం రోజున కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు కృష్ణ, గోపిక వేషధారణలో పాఠశాలకు వచ్చి సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకుంటామని, ప్రపంచానికి భగవద్గీత అందించిన కృష్ణుడి పుట్టినరోజు చాలా మంచి రోజు అని తెలియజేశారు. తదనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో గోపిక, కృష్ణ వేషధారణలోని పిల్లలు నృత్యాలు చేశారు. ఆ తర్వాత ఏర్పాటుచేసిన ఫ్యాషన్ షో కార్యక్రమంలో విద్యార్థులు, టీచర్లు పాల్గొని సందడి చేశారు. ఆ తర్వాత ఏర్పాటుచేసిన ఉట్టి కార్యక్రమం అందరిని ఆనందింపజేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ సౌమ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గంగాధర లో ఘనంగా తిరంగా యాత్రా ర్యాలీ

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 15 కరీంనగర్ జిల్లా గంగాధర**

తిరంగయాత్ర కార్యక్రమాన్ని గంగాధర మండలం మధురానగర్ గ్రామంలో గురువారం రోజున త్రివర్ణ పతాక వైభవాన్ని చాటడంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది. గంగాధర మండల బిజెపిశాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.జాతి సమైక్యతకు ప్రతీకగా నిలిచే ఈ తిరంగా యాత్రలో స్థానిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.ఈ



కార్యక్రమంలో స్థానిక ఎస్సై వంశీకృష్ణ,బీజేపీ జిల్లా కోశాధికారి వైదా రామానుజం, చొప్పదండి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పేరుక శ్రావణ్ కుమారు, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్, జిల్లా ఉపాధ్యక్షులు తూం నారాయణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ సదాల బాస్కర్, జిల్లా ఎస్సీ మోర్చ అధికార ప్రతినిధి మల్యాల వినయ్, చేనేత సెల్ జిల్లా కో కన్వీనర్ శ్రీపతి రాజేంద్రప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, గాలిపెల్లి శ్రీనివాస్,మోతే నరసింహారెడ్డి,వోడ్నాల రాజు,గంగాధర రవి, హర్ష రాజు,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు తాళ్ల రాజశేఖర్,సుంకరి అనిల్,తూమ్ కరుణాకర్,పెరుక మహేష్, బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు ,వివేకానంద హై స్కూల్,సురభి హై స్కూల్,విన్నెర్స్ హై స్కూల్ పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, బిజెపి పార్టీ నాయకులు,తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.15) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామ వాస్తవ్యులు చెరుకు వసంత - బాల్ రాజ్ గౌడ్ దంపతుల కుమారుడు అఖిల్ గౌడ్ - స్నేహా ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.రాఘవపురం గ్రామ వాస్తవ్యులు పాములపర్తి రేవతి పురుషోత్తం చారి కుమారుడు రవితేజ - పూజ శ్రీ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.

# అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 50% శుంకాలువిధించడం వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడుతుంది అని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 15 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవికుమార్**

అమెరికా సామ్రాజ్యవాదానికి మోడీ ప్రభుత్వం లొంగవద్దని 50% సుంఖాలు భారత పై విధించడం తీవ్రనష్టం జరుగుతుంది అని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అమెరికా విధించిన సుంకాలను తక్షణమే ఉపసంహరించాలని కోరారు హుజూర్నగర్ లో హమాలి కార్మికుల సమావేశంలో రోషపతి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ దేశాలపై పెత్తనం చేయాలని అమెరికా చూస్తుందని పార్టీలకతీతంగా అందరూ వ్యతిరేకించాలని కోరినారు వివిధ దేశాలలో సైనిక చర్యలు వల్ల ఆయుధవ్యాపారం తో ప్రపంచ దేశాలు దోపిడు చేస్తుందని





విమర్శించారు విచిత్రం ఏమిటంటే మన దేశం అమెరికా కు ఎగుమతులు చేస్తే 50% సుంకాలు విధించుతుంది అదే అమెరికా నుండి దిగుమతి చేస్తే వస్తువులకి జీరో శుంకాలు ఉండాలని అంటూ మోడీ ప్రభుత్వం పై ట్రంప్ ఒత్తిడి చేస్తున్నాడని విమర్శించినారు చైనా పై అమెరికా సుంఖాలు విధిస్తే అదే స్థాయిలో అమెరికాపై కూడా చైనా సుంకల అదనంగా విధించి తిరుగుబాటు చేసిందనిఅన్నారు అలాగే మోడీ దీటైన సమాధానం చెప్పాలని తను మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగి వ్యవహరిస్తున్నారని విమర్శించారు తక్షణమే భారతదేశం బానిస బతుకు కాదని గట్టిగా ఎదుర్కోవాలని అమెరికా వస్తువులపై కూడా శుంకాలు విధించే ప్రయత్నం మోడీ ప్రభుత్వం గట్టిగా చేసి ట్రంప్ సరైన సమాధానం చెప్పాలని రోషపతి అన్నారు ఈ కార్యక్రమంలో టిఎన్టిసి నాయకులు గుండెబోయిన వెంకన్న రామయ్య వెంకటేశ్వర్లు రాజేష్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎల్కతుర్తి మోడల్ స్కూల్ లో డ్రగ్స్ పై మెడికల్ డిపార్ట్మెంట్ వారిచే అవగాహన సదస్సు.

● డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలి.

**జనసముద్రం న్యూస్ 15 ఆగస్ట్ 2025 ఎల్కతుర్తి మండలం.**



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు మెడికల్ డిపార్ట్మెంట్ వారిచే సైకాలజీ గురించి అవగాహన కార్యక్రమం లో డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ప్రహరీ క్లబ్ ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే సమస్యల గురించి విద్యార్థులకు తెలియజేయడమే ఈ క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో డ్రగ్ తీసుకోవడం వల్ల కలిగే అనారోగ్యం మానసిక అశాంతి, విద్యాభివృద్ధి కుంటుపడడం జీవన విధానంలో మార్పులు తదితర అంశాల గురించి ప్రభుత్వంచే నియమించబడిన ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పాహసిత్ వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ హెల్త్ సూపర్వైజర్ టి రాంచందర్ పాఠశాల ప్రధాన అధ్యాపకులు డి శ్రీకాంత్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి – దేశభక్తి చాటుకోవాలి

● మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్య లో హర్ ఘర్ తిరంగ యాత్ర లో భాగంగా భువనగిరి పట్టణం కన్వీనర్ కట్టామోజు కిరణ్ అధ్యక్షతన స్థానిక జ్యోతిరావు పూలే (జగదేపూర్) చౌరస్తా వద్ద జాతీయ జెండాల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ మాట్లాడుతూ మన ప్రియతమా ప్రధాని నరేంద్ర మోడీ జీ పిలుపుమేరకు రేపు మన స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ తమ ఇండ్లపై జాతీయ జెండా ఎగురవేయాలని కోరుతున్నాం దేశభక్తిని ప్రజల్లో పెంపొందించేందుకు ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ఎంతో ప్రతిష్టాత్మకమని



అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో భారతదేశంపై గౌరవం పెరిగేలా చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు, దేశ విభజన గాయాల స్మృతి దినం ఆనాడు దేశ విభజన ఎవరెవరు సహకరించారు వారి చరిత్ర అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, విద్యార్థులు యువకులు, దేశభక్తులుగా భక్తులుగా మారితేనే దేశం సుసంపన్నంగా ఉంటుందని ప్రతి ఒక్క భారతీయుడు భారత దేశం పై ప్రేమ పెంచుకొని జాతీయవాదులుగా మారాలని ఆయన అన్నారు , ఈ దేశంలో ఉంటూ భారత పార్లమెంట్ సాక్షిగా జై పాలసీన అన్న కుక్కలను తరిమికొట్టే రోజులు అతి త్వరలోనే వస్తాయి అలాంటి దేశద్రోహులను %తీ% తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని ప్రజలందరూ దేశ భక్తులుగా మారాలని ఆయన అన్నారు, ప్రతి ఒక్క భారతీయుడు తమతమ ఇండ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో బిజెపి భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, జిల్లా ఉపాధ్యక్షులు జేనపెల్లి శ్యాంసుందర్ రెడ్డి, హర్ ఘర్ fc y తిరంగా యాత్ర జిల్లా కన్వీనర్ సుర్వి శ్రీనివాస్ పట్టణ కో-కన్వీనర్ కానుకుంట్ల రమేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, బిజెపి నాయకులు నీలం రమేష్, మరియాల వేణుమాధవ్, యట వెంకటేష్, కొల్లాజు సతీష్, మంగు నరసింహారావు, ఎదగాని సంతోష్, నాకు వినోద్, నాగరాజు, తిరుమలేష్, నగేష్, మల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో 100కు డయల్ చేయండి

● ఉమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ అర్జునయ్య

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.15) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**



మహిళలు అత్యవసర సమయంలో 100 నెంబర్ కు డయల్ చేయాలని ఉమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ అర్జునయ్య అన్నారు.గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్లో మహిళలకు భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ ప్రదేశాలలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని,అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అపరిచిత వ్యక్తుల నుంచి తిరుబండారాలు ఏది ఇచ్చినా కూడా తీసుకోకూడదని,ఎవరైనా చెడుగా ప్రవర్తించిన 100కు డయల్ చేయాలని సూచించారు.విద్యార్థినీలను ఎవరైనా ఆకతాయిలాలు వేధిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని,వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణ,ఉమెన్ ఎస్సై అండాలు,ఏఎస్ఐ రాములు,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ చారి,కానిస్టేబుల్ హరీష్,ఉమెన్ కానిస్టేబుల్స్ తిరుపతమ్మ,రజితలు పాల్గొన్నారు.

# శ్రీ పశుపతినాథ్ దేవస్థానం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

● శ్రీ కృష్ణ జన్మాష్టమి పనులు ప్రారంభం.

**జనసముద్రం న్యూస్ 15 ఆగస్ట్ 2025 ఎల్కతుర్తి మండలం.**

త్రైత సిద్ధాంతం – ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి శాఖ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఎల్కతుర్తి మండలం లోని వల్లభాపూర్ గ్రామం లో శివాలయం వద్ద ఆగస్టు 16 నుండి వేడుకలు జరుగును 17 వ తేదీ జరుగు ఊరేగింపు కోసం ఎల్కతుర్తి కమిటీ సభ్యులు అందరూ శ్రీ పశుపతినాథ్ స్వామి దేవస్థానం లొ వివిధ పనులలో దేవుని సేవ చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం కమిటీ సభ్యులు శివ నారాయణ సింగ్, వెంకటేష్, రాకేష్, కీర్తన్, సాకేత్, రేవతి కల్పన రాణి ప్రవంతి తనుషా దివిజ క్షేత్రజ్ఞ మోక్షజ్ఞ ఋషి, భవిజ్ఞ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





# గంగాధర మాజీ ఉపసర్పంచ్ ఆలోచన భేష్

● రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ పై పోస్టర్ల ఆవిష్కరణ

**జనసముద్రం న్యూస్ ఆగస్టు15 కరీంనగర్ జిల్లా గంగాధర**

గంగాధర మాజీ ఉపసర్పంచ్ గాలిపెల్లి నాగలక్ష్మి - శ్రీనివాస్ గారి సహకారంతో రోడ్డు భద్రత మరియు రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రచురించిన పోస్టర్లను గురువారం రోజు గంగాధర మండల ఎస్సై వంశీకృష్ణ పోలీస్



స్టేషన్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ రోడ్డు భద్రత విషయంలో ప్రజలు అవగాహన పెంపొందించుకోవడానికి మరియు రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఈ పోస్టర్లు సహాయపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్ , బిజెపి మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, మండల కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజు, గంగాధర రవి ,మండల దళిత మోర్చా అధ్యక్షుడు తాళ్ల రాజశేఖర్, అర్ష రాజు, పేరుక మహేష్, సుంకర అనిల్ , గుండా అఖిల్, పెరుక భాస్కర్ ,శ్రీనివాస్, దొడ్డ ఎల్లారెడ్డి ,ప్రకాష్, వివేక్, జశ్వంత్ పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లోని ఎస్ ఎన్ డి పి పనులను పరిశీలించిన తుంగతుర్తి రవి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.15) జనసముద్రం న్యూస్**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న ఎస్ ఎన్ డి పి (స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రాం) పనులను పీర్జాదిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పరిశీలించారు.ప్రాజెక్టు పురోగతిపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీర్జాదిగూడ ప్రాంతంలో ప్రతి సంవత్సరం మాన్సూన్ సీజన్లో వరదలు,నీటి నిల్వలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి.ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి చేపట్టిన ఎస్ ఎన్ డి పి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలి అని అన్నారు.అలాగే పనులను వేగవంతం చేసి,నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలని అన్నారు.పనులు పూర్తయిన వెంటనే పీర్జాదిగూడ ప్రజలు వరద సమస్యల నుండి విముక్తి పొందుతారని అన్నారు.దీనికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు,మున్సిపల్ కమిషనర్ త్రిశేశ్వర్ కి,ఎస్ ఎన్ డి పి అధికారులకు ధన్యవాదములు తెలియజేసారు.

# ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

● గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం.

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 14 బ్యూరో చీఫ్.**

వేలాదిమంది త్యాగధను లు %ద%, స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణ త్యాగాల వల్ల 1947 సంవత్సరంలో భారతీయులకు స్వాతంత్ర్యం లభించింది ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో తమసర్వస్వం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు సమర్పిస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా



సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు గుర్తింపుగా దేశ అభివృద్ధికి అందరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరుతూ. ఈ సందర్భంగా భారతీయులకు, ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర దినోత్సవపు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రవికుమార్ శర్మ తెలిపారు.

# దేశ సమగ్రత లక్ష్యంగా తిరంగా ర్యాలీలు

- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):** చొప్పదండి మండలంలో చొప్పదండి రూరల్ మండలం బిజెపి శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నిర్వహించిన తిరంగా ర్యాలీలో పాల్గొన్న కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా భారతదేశ ఎదుగుదలను ఓర్చుకోలేని డీప్ స్టేట్ దేశంలో టుకుడే టుకుడే గ్యాంగ్, ఖలిస్తాన్ వేర్పాటు వాదులతో చేస్తున్న కుట్రలకు దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 నుంచి భారత్ సాధించిన ఆర్థిక సైనిక విజయాలు కాపాడుకోవడం లక్ష్యంగా ప్రతి యువకుడిలో జాతీయ భావాలు రగులు



కొలపడానికి ప్రతి బిజెపి నాయకుడు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ గుంట రవి, తోట కోటేష్, గొల్ల సునంద గట్టయ్య, నాయకులు సింగిరెడ్డి భూమారెడ్డి, విలాసాగరం అంజయ్య, సంపత్, తాటికొండ కుమార్, పెద్ది వీరేశం, బద్దెనపల్లి రాజేందర్, మద్ది శ్రీనివాస్, దీకొండ రమణ, సాయి, ఒళ్ళజి వెంకటస్వామి, జక్కుల అంజయ్య, గసికంటి రవి, శిరవేణి శేఖర్, గుండె వెంకటేష్, సింగశైని కనకయ్య, బొజ్జ అంజయ్య, వెల్మ దామోదర రెడ్డి, జక్కుల శంకర్ , ఏముండ్ల రవి, ఎడ్ల సురేష్, సంబోదు వెంకటేష్,చందు, బండారి సంపత్, దయ్యాల శేఖర్, బాలాజీ వెంకటరమణ, కుక్కల అంజయ్య, నిమ్మల కుమార స్వామి, ఉరడి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# బిసుకుంట్ల సత్యనారాయణ సోదరుని కూతురి వివాహంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:** భువనగిరి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, స్నేహశీలి, మంచి సమన్వయ కర్త, బీసుకుంట్ల సత్యనారాయణ సోదరిని కూతురి వివాహంలో పాల్గొనడం జరిగింది. ఇందులో కాంగ్రెస్ నాయకులు అంగడి నాగరాజు, బెండ శ్రీకాంత్, జహంగీర్, తాడూరి బాలరాజ్, నాగారం శంకర్, వెలిగి సురేందర్, కోళ్ల గంగాధర్,పల్లెపాటి రామాంజనేయులు, సాయి, తదితరులు పాల్గొన్నారు.



# జాయ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటు కార్యక్రమం

**జనసముద్రం దొనకొండ ప్రతినిధి**

జాయ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సొసైటీ ఆధ్వర్యంలో దొనకొండ రైల్వే హాస్పటల్ నందు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ గుడిమెట్ల అబ్రహం మాట్లాడుతూ జాయ్ ఫౌండేషన్ సొసైటీ తరఫున పలు కార్యక్రమాలు చేపడుతున్నామని సొసైటీ ప్రెసిడెంట్ తెలియజేశారు. దానిలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని అదేవిధంగా మొక్కలు పెంచడం ద్వారా మానవ మునుగుడుకు భవిష్యత్తులో ఆక్సిజన్ అందించడం కోసం ఈ కార్యక్రమం చేపట్టడం మైనది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రెటరీ ఆవుల శివకృష్ణ. రైల్వే ఆస్పటల్ కృష్ణమూర్తి. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేకల యెహొను. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# జాతీయ స్థాయిలో ఘనత సాధించిన పెద్దపల్లి జిల్లాలోని చిల్లపల్లి గ్రామపంచాయతీ

- న్యూ ఢిల్లీలో ఆర్. రామకిషోర్ పంచాయతీ కార్యదర్శికి సన్మానం

**జన సముద్రం న్యూస్ : ఆగస్టు 15 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

2024 సంవత్సరంలో ప్రతిష్టాత్మక జాతీయ పంచాయతీ అవార్డు అందుకున్న చిల్లపల్లి గ్రామపంచాయతీ, మంథని మండలం, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ రాష్ట్రానికి గౌరవాన్ని తీసుకువచ్చింది. భారత ప్రభుత్వం రక్షణ మంత్రిత్వశాఖ , పంచాయతీ రాజ్ మంత్రిత్వశాఖ సంయుక్తంగా దేశవ్యాప్తంగా అవార్డు సాధించిన



పంచాయతీలకు చెందిన ఎన్నికైన ప్రతినిధులను సత్కరించేందుకు ఆహ్వానించింది. అయితే, తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్నికైన సర్పంచ్‌లు లేకపోవడంతో, వారి స్థానంలో పంచాయతీ కార్యదర్శులను ఆహ్వానించారు. ఈ క్రమంలో, ఆగస్టు 14వ తేదీన, భారత ప్రభుత్వ పంచాయతీ రాజ్ మంత్రివర్యులు న్యూ ఢిల్లీలో ఆర్. రామకిషోర్, పంచాయతీ కార్యదర్శి, చిల్లపల్లి గ్రామ పంచాయతీ, మంథని మండలాన్ని సన్మానించారు. తెలంగాణ రాష్ట్రం నుండి మొత్తం ఆరుగురు పంచాయతీ కార్యదర్శులు ఈ జాతీయ సత్కారానికి ఆహ్వానితులయ్యారు. ఎంపికైన అధికారులు ఆగస్టు 15న న్యూ ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానం పొందారు. వారితో పాటు, వీర బుచయ్య, జిల్లా పంచాయతీ అధికారి, పెద్దపల్లి, నోడల్ ఆఫీసర్‌గా పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై ప్రణవ్‌కు వినతి

- పరిష్కరించాలని కోరిన కాంగ్రెస్ కార్యకర్త మద్దుల ప్రశాంత్

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు 14 వీణవంక**

వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆ గ్రామ కాంగ్రెస్ కార్యకర్త మద్దుల ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ను కలిశారు. గురువారం ఆయనకు వినతి పత్రం సమర్పించారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామంలో పలు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలతో పాటు సెంట్రల్ లైటింగ్, బోరు వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని విన్నవించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే ప్రజా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, త్వరలో గ్రామ అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని యువనాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగరనుందని, గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకెళ్తాయని ప్రశాంత్ పేర్కొన్నారు.



# జగిత్యాల జిల్లా ముందస్తు భారీ వర్షాలు కురువనున్నందున ప్రజలు మరియు పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలి సూచించిన జిల్లా కలెక్టర్.







**జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్**

వర్షం ఎక్కువ కురుస్తున్నప్పుడు నీటి ప్రవాహాలు ఎక్కువ ఉన్నట్లయితే లోతు అంటూ ప్రాంతాలలో వాగులు మరియు చెరువులు కుంటలు దగ్గర ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా ప్రాణ నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలి జగిత్యాల జిల్లాఇబ్రహీంపట్నం మండలం ఎర్దంది గ్రామం లని గోదావరి ప్రాంతంలో నీటి ప్రవాహాన్ని మరియు కోరుట్ల పట్టణ కేంద్రంలోని మద్దెల చెరువు మెత్తటి కాలువ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. గురువారం రోజున జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎద్దండి గ్రామంలో గోదావరి ప్రాంతాలలో నీటి నీటి ప్రవాహాలను మరియు కోరుట్ల పట్టణ కేంద్రంలోని మత్తటి కాలువ పరిశీలించిన జిల్లా కలెక్టర్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎడతెరిపి లేని ఎక్కువ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ రైతులు పశువుల గొర్ల మేకల కాపరులు అప్రమత్తంగా ఉండాలని వర్షాల నేపథ్యంలో వాతావరణ శాఖ సూచనల ప్రకారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. కార్యక్రమంలో మెట్పల్లి కోరుట్ల ఆర్డిఓ లు శ్రీనివాస్, జి వాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఎమ్మార్వోలు ఎంపీడీవోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# రోడ్డు ఆక్రమణలను గుర్తించి తొలగించండి : కమిషనర్ వై.ఓ నందన్

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లను ఆక్రమిస్తూ నిర్మిస్తున్న కట్టడాలను అన్ని డివిజన్లలో గుర్తించి, సంబంధిత నోటీసులను జారీ చేసి వాటిని తొలగించాలని కమిషనర్ వై.ఓ నందన్ టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ స్థానిక మద్రాసు బస్టాండ్ కూడలి నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ఆచారి వీధి పరిసర ప్రాంతాలలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆచారి వీధి రోడ్డును ఆక్రమిస్తూ ఇరుపక్కల ఉన్న ఆక్రమణలను, వ్యాపారాలను కమిషనర్ గమనించి, సంబంధిత వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నోటీసులు జారీ చేసి వెంటనే ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్దేశించిన రోడ్డు మార్జిన్ ప్రతి ఒక్కరు గుర్తించేలా మార్కింగ్ చేయాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక అయ్యప్పగుడి కల్లూరుపల్లి రోడ్డులో జరుగుతున్న నూతన రోడ్డు నిర్మాణ పనులను ఆర్ అండ్ బి అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. అనంతరం రామలింగాపురం అండర్ బ్రిడ్జి సమీపంలోని ఎమ్.ఎస్ ఫ్రూట్ షాపు రోడ్డు మార్జిన్ పరిధిని దాటి విక్రయాలు జరుగుతుండటం కమిషనర్ గమనించి, షాపు నిర్వాహకులకు పదివేల రూపాయల జరిమానా విధించారు. నిర్దేశించిన పరిధి మేరకే వ్యాపారాలు జరుపుకోవాలని, రోడ్డు ఆక్రమణలను సహించబోమని కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, సర్వేయర్,ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రేపు నల్లగొండ్లలో శ్రీకృష్ణ భగవానుని కళ్యాణ మహోత్సవం

- ఏర్పాట్లు గావించిన ఆలయ అభివృద్ధి ప్రధాత ఎల్ సి కొండారెడ్డి దంపతులు....

**జనసముద్రం న్యూస్ (వింజమూరు)ఆగస్టు 14:**

ఈ నెల16వ తేదీ శనివారం నాడు శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినమును పురస్కరించుకొని వింజమూరు మండలంలోని నల్లగొండ్ల గ్రామంలో నీలగిరి పర్వతంపై వేంచేసియున్న శ్రీ గుహ మల్లేశ్వర శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సముదాయంలో రుక్మిణి సమేత శ్రీకృష్ణ భగవానుని కల్యాణ మహోత్సవమును జరిపించేందుకు ఆలయం అభివృద్ధి ప్రధాత,ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మన్ ఎల్ సి కొండారెడ్డి-ఆయన ధర్మపత్ని కాంతమ్మ దంపతులు సకల ఏర్పాట్లు గావిస్తున్నారు.ఈ సందర్భంగా ఎల్ సి కొండారెడ్డి మాట్లాడుతూ మహిమాన్వితమైన నల్లగొండ్ల దివ్యక్షేత్రంలో శ్రీకృష్ణ భగవానునికి ప్రధమ కల్యాణమును నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా 16వ తేదీ శనివారము ఉదయం 7 గంటలకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి పంచామృత అభిషేకము,8 గంటలకు శ్రీకృష్ణ పరమాత్మ ధృవమూర్తికి పంచామృత అభిషేకము,10 గంటలకు ఉత్సవ మూర్తులకు



తిరుమంజనము అనగా పంచామృత అభిషేకము, మధ్యాహ్నం 12 గంటలకు నివేదన, తీర్థ ప్రసాద వితరణ,సాయంత్రం 5 గంటలకు స్వామి వారికి ప్రత్యేక హారతి,6 గంటలకు గ్రామ ప్రజల సహకారంతో ఉభయం బయలుదేరుతుందని తెలిపారు. తదుపరి 6:30కు శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణభగవానునికి దివ్యమైన కళ్యాణ మహోత్సవం, అనంతరం రాత్రి 12 గంటలకు ఉయ్యాలసేవ, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.దేవస్థానం యొక్క ప్రత్యేక వసతులలో భాగంగా భక్తులు,ప్రజలకు అన్నదానం చేయడం షురూ అని ఎల్ సి కొండారెడ్డి దంపతులు పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ప్రధాన ఘట్టంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మండపము నందు గాంధీబొమ్మ సెంటర్ ప్రాంతంలో స్వామి వారి కళ్యాణ గ్రామోత్సవమును అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎల్ సి కొండారెడ్డి దంపతులు తెలియజేశారు.


# ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారే

**జనసముద్రం న్యూస్. ఆగస్టు 14**

అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలోరక్తదానశిబిరంఘనంగానిర్వహించారు. ఈ శిబిరంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువకులు మహిళలు ప్రజా ప్రతినిధులు రక్తం దానంచేసిరక్తదానంమహాదానంఅని నిరూపించారు.

ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన రక్తాన్ని ఆసుపత్రి రక్తనిధిలో భద్రపరిచి అత్యవసర సమయాల్లో పేదలు ప్రమాదంలో గాయపడిన వారు ప్రసవ సమయంలో అవసరంఉన్నతల్లులకు ఉచితంగా అందించనున్నట్టు ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానమని ఒక్క బాటిల్ రక్తం ముగ్గురికి ప్రాణం పోస్తుందన్నారు.

ప్రతి ఆరోగ్యవంతుడూ సంవత్సరానికి కనీసం ఒకసారి రక్తదానం చేస్తే ఎవరూ రక్తం కోసం ఇబ్బందులు పడరని చెప్పారు.అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలలోముందుకు రావాలని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ క్రమంలోనే ఆసుపత్రిలో నూతన డిజిటల్ ఎక్స్ రే యూనిట్ ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు జూపల్లి రమేష్.తుమ్మరాంబాబు.జూపల్లి ప్రమోద్. చిన్నంశెట్టి సత్యనారాయణ. సుంకవల్లి వీరభద్రరావు. మిండ హరిబాబు. అల్లాడి వెంకట రామారావు. కానూరి మోహన్రావు.వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీ కన్వీనర్గా బిజి,ఈరన్న ఎంపిక.

**కుందుర్పి, ఆగస్టు 14. జనసముద్రం న్యూస్:**

మండల పరిధిలోని గురు వారం మహంతపురం గ్రామపంచాయతీలో వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు ,కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన గ్రామ కమిటీ పంచాయతీ కన్వీనర్ గా బి,జి,ఈరన్న ను, కార్యదర్శిగా ,తలారి,శివలింగప్పనిఏకగ్రీవంగాఎన్నుకోవడంజరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజా ప్రతినిధులు ,వైసిపి నాయకులు తమపై నమ్మకం వుంచి పదవిని కట్టి పెట్టినందుకు. నమ్మకాన్ని ఆచరణలో ఉన్న చేయకుండా వైయస్సార్సిపి పార్టీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తామని వారు తెలిపారు.

ఏకగ్రీవంగాఎన్నికైనకన్వీనర్,కార్యదర్శిలుకుకార్యకర్తల



హర్షించిఅభినందించారు. ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులకు, నూతన కన్వీనర్ ,కార్యదర్శి,లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణమే చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

## విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష వర్షాకాలం సమస్యలపై ముందస్తు చర్యలకు ఆదేశాలు

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 14**
**నల్గొండ జిల్లా. దేవరకొండ**

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డులో విద్యుత్ శాఖ డైరెక్టర్ శివాజీ మరియు సంబంధిత అధికారులతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వానాకాలం ప్రారంభం కావడంతో గాలి వానలు, వర్షాలు, పిడుగులు, చెట్లు విరిగిపడటం వంటి పరిస్థితులు విద్యుత్ సరఫరాకు అంతరాయంకలిగించేఅవకాశముందనిగుర్తుచేశారు . ఈ నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

గ్రామాల్లో చెట్లకు తగిలే తీగలు, వంగిన లేదా పాడైన స్తంభాలను వెంటనే సరిచేయాలి.

అదేవిధంగా పాడైన ట్రాన్స్‌ఫార్మర్లు, ఫ్యూజ్‌లు, కనెక్షన్ లైన్లను ముందుగానే మరమ్మతు చేయాలి.

వర్షాకాలంలో అత్యవసర మరమ్మతుల కోసం ప్రత్యేక రెస్క్యూ టీమ్‌లను ఏర్పాటు చేసి, అవసరమైన పరికరాలు, స్పేర్ పార్ట్స్, టూల్ కిట్లు



సిద్ధంగా ఉంచాలి.

పంట సాగు కాలంలో రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా పర్యవేక్షణ చేయాలి.

గ్రామీణ ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు ఎవరిని సంప్రదించాలో సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లు స్పష్టంగా అందించాలి.

అదనంగా, గాలివానలు, వర్షాలతో పడిపోవచ్చని అంచనా ఉన్న చెట్ల కొమ్మలను ముందుగానే తొలగించే పనులు చేయాలని, ట్రాన్స్‌ఫార్మర్ ప్రాంతాల్లో నీరు నిలవకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణ స్పందన చూపాలని ఆదేశించారు.



అనంతరం అంబటోనిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని మధ్యతండలో వర్షపు నీటితో నిల్వ ఉన్న ప్రాంతాల్లో సందర్శించి,నీరు కాల్వల ద్వారా చెరువులో పోయేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

తదనంతరం మైనంపల్లి బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహన్ని సందర్శించారు.

ఈ సమీక్ష సమావేశంలో ఎస్.పి.డి.సి.ఎల్ డైరెక్టర్ శివాజీ , సిజి ఎం భిక్షపతి గారు, ఆర్డిఓ రమణా రెడ్డి,డీటీ కృష్ణా రావు, డి ఈ విద్యాసాగర్, ఏడి సైదులు, సాగర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, ఏ ఈ లు, విద్యుత్ కాంట్రాక్టర్ సంతోష్ కుమార్, పాల్గొన్నారు.

# చింతలపూడి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఫర్నిచర్లు ధ్వంసం



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు 14**

నాగిరెడ్డి గూడెం కు చెందిన రామదాసు అనే వ్యక్తిని చింతలపూడి ఎక్సైజ్ పోలీసులు తీసుకు వెళ్లినట్లు – మరల ఏలూరు తరలించినట్లు... సమాచారం

సదరు రామదాసు అనే వ్యక్తి ఎక్కడ ఉన్నాడంటూ.. రామదాసు కు సంబంధించిన బంధువులు (మహిళలు) కొందరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ధ్వంసం చేసినట్లు చింతలపూడి మండలం ఎక్సైజ్ కార్యాలయం వద్ద జిల్లా అధికారులు ఆదేశాల మేరకు ఒక వ్యక్తి పై పీడీ యాక్ట్ నమోదు చేస్తుండగా సుమారుగా 30 మంది కార్యాలయం వద్దకు వచ్చి కుర్చీలు,విరగకొట్టి ఫైల్స్ విసిరేసిన వైనం అన్ని సమాచారం

# సాధారణ బదిలీలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలి

## అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని జి సి టి ఎ, జి సి జి టి ఎ, జెఎసి రాష్ట్ర పిలుపుమేరకు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు 14**

ఏలూరు జిల్లా,చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు బుధవారం భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో అన్ని శాఖల ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తి అయినప్పటికీ డిగ్రీ కళాశాల అధ్యాపకుల బదిలీలు ప్రభుత్వం చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇలా చేయడంవలన సుదూర ప్రాంతాలలో ఉన్న అధ్యాపకులు బదిలీలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు.

అదేవిధంగా జీవో నెంబర్ 42 ను వెంటనే రద్దు చేయాలని, రీడిజిగ్నేషన్ ఫైల్ ను ఆమోదించి



వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్. జె. కే. నరేంద్రకుమార్, డా. బి. మదన్మోహన్ రావు, కే. రత్నకుమారి, జి. జీవన మౌనిక మరియు ఏలూరు జిల్లాజిసిటిఎమహిళాకార్యదర్శి డి.విన్నీ తేజ పాల్గొన్నారు.

# జమ్మికుంటలో అయ్యప్ప స్వాములకు అన్నదానం

**జనసముద్రం న్యూస్**
**కరీంనగర్ జిల్లా జమ్మికుంట ఆగస్టు 14**

గురువారం రోజు జమ్మికుంట పట్టణంలో దేశిని కోటి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి మాల వేసుకున్న స్వాములకు భిక్ష పెట్టడం జరిగింది.ఈ సందర్భం రేపు 15వ తారీకు రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదిన సందర్భంగా గురువారం రోజు అయ్యప్ప స్వాములకు భిక్ష పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా దేశిని కోటి మాట్లాడుతూ వొడితల ప్రణవ్ బాబు ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ నిరంతరం

హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రజా సమస్యలు పట్టించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను నిరుపేద కుటుంబాలకు చేరేలా చేస్తూ నిరంతరం ప్రజలకోసంఅందుబాటులో ఉంటూ పనిచేస్తున్నాడు. ఇంచార్జ్ మినిస్టర్ కోటాలో నిధులు కూడా తీసుకొచ్చి హుజురాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నారు. రానున్న రోజులలో ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో తను ఉన్నతమైన పదవులు రావాలని ఆ భగవంతుని అయ్యప్ప స్వామినివేడుకున్న అని తెలిపారు.


ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కోకన్వీనర్దొంత రమేష్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరిరమేష్,బ్లాక్కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం, మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న, పొన్నగంటి సారంగం, దేవస్థాన డైరెక్టర్ మర్రి రామిరెడ్డి ,కుదాడి తిరుపతి,యూత్ కాంగ్రెస్ నాయకుడు పర్లపెల్లి నాగరాజ్ ,పంజాల అజయ్,దేవునూరి వినయ్,





ఆరెల్లి సంపత్ ,మైస మహేందర్, వినయ్ శివ కృష్ణ, సునీల్ ,తదితరులు పాల్గొన్నారు

# నేడు సాయంత్రం 4గం.లకు “స్త్రీశక్తి” ఉచిత బస్ ప్రయాణ పథకాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి : డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి





**జనసముద్రం న్యూస్, మాచర్ల, ఆగస్టు 14 :**

కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ అమలులో భాగంగా మహిళల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 15వ తేదీ నుంచి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కు సంబంధించి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు “స్త్రీ శక్తి” పథకాన్ని నేడు అమరావతి లోని సచివాలయం నందు ప్రారంభిస్తారు. ఈ నేపథ్యంలో మాచర్ల ఆర్టీసీ బస్టాండ్ లో సాయంత్రం 4గం.లకు నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై “స్త్రీశక్తి” పథకాన్ని నేడు లాంఛనంగా ప్రారంభిస్తారని మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తెలిపారు. ఈ పథకం కింద మహిళలకు,బాలికలకు, ట్రాన్స్ జెండర్లకు పల్లెవెలుగు ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ సర్వీసు బస్సులలో ప్రభుత్వం ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని డిపో మేనేజర్ అన్నారు. నాన్ స్టాప్ ఎక్స్ ప్రెస్, సూపర్ లగ్జరీ, అంతరాష్ట్ర సర్వీసు లలో ఉచిత ప్రయాణానికి అనుమతి లేదన్నారు. స్త్రీలు తప్పనిసరిగా ఈ షరతులను గమనించాలని డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి విజ్ఞప్తి చేశారు.

# పులివెందుల ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచింది: యాగంటి మల్లికార్జునరావు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగస్టు 14**

అరాచకాలు, రిగ్గింగ్ లతో ఇప్పటివరకు గెలుస్తూ వచ్చిన వైయస్ అడ్డాలో మొదటిసారి ప్రజాస్వామ్యం గెలిచిందని టీడీపీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి విజయకేతనం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గురువారం మాచర్ల పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు ప్రజాస్వామ్యం ఖూనీ జరిగిన పులివెందులలో మొదటిసారి ప్రజాస్వామ్యం గెలవడంపట్లప్రజల్లోహర్షం వ్యక్తం అవుతుందన్నారు. ప్రజలునిర్భయంగాఓటుహక్కువినియోగించుకోవడం వలన కనీసం వైకాపాకు డిపాజిట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. 30 ఏళ్ల అరాచక పాలనకు అక్కడి ప్రజలు చరమగీతం పాడి జగన్ కు బుద్ధి చెప్పారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అందిస్తున్న సుపరిపాలనకు తాజా ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు. ఓటమి భరించలేక మాజీ ముఖ్యమంత్రి జగన్ అడ్డగోలుగా విమర్శలు చేయడాన్ని తప్పుపట్టారు. తండ్రి వయసున్న చంద్రబాబును జగన్ ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడటం మానుకోవాలని చెప్పారు. జగన్ పైశాచిక ఆనందం పొందడానికి చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ చేసిన పరిపాలన వల్ల అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా తాజాగా పులివెందులలో వచ్చిన ఫలితాలే వస్తాయని యాగంటి పేర్కొన్నారు. పులివెందుల, ఒంటిమిట్టలో వైసీపీ ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసిందని చెప్పారు. స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత పులివెందుల ఓటర్ల ముఖాల్లో కొత్త వెలుగులు నిండాయని అన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి తన బుద్ధి మార్చుకొని అధికార పార్టీపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

# శస్త్ర లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు






**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ఆగస్టు14**

కృష్ణాష్టమి రోజున, శ్రీ విష్ణువు ఎనిమిదవ అవతారంగా కృష్ణుడు జన్మించాడని హిందువులు నమ్ముతారు.

ఈ పండుగ ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకుంటారు.కృష్ణాష్టమి, భక్తి, ఆనందం మరియు సాంస్కృతిక సంపదలను పంచుకునే పండుగ. ఇది భక్తులకుదేవునితోసంబంధాన్నిబలోపేతంచేసుకోవడానికి, స్నేహం మరియు ప్రేమను పంచుకోవడానికి ఒక అవకాశం.అటువంటి పండుగ లో భాగంగా

హుజురాబాద్ పట్టణంలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.

చిన్నారులు చిన్నికృష్ణులు, గోపికల వేషధారణలతో ఆట పాటలతోనృత్యాలు చేశారు. విద్యార్థులు పెరుగుబసంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటపాటలతో ఉట్టిని కొట్టారు.

కార్యక్రమంలో కరస్పాండెంట్ వేణుమాదవ్, ప్రిన్సిపాల్ముంజాలసంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మసీదు తగల బెట్టడం హేయమైన చర్యజిల్లా ముస్లిం మైనార్టీ నాయకుడు ఎస్.కె అజాద్

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు 14**

ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామంలో అతి పురాతన మసీదు ఉంది ఆ మసీదులో 14 వ తేదీ రోజు రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మసీదులో ఉన్న నమాజు చదివే జానిమాజులు మరియు ఇతర వస్తువులు తగుల బెట్టడం తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి మసీదుకి చిన్న భిన్నం చేసి మసీదు లోపల ఉన్న ఏసీలు మరియు ఇతర సామాగ్రి చాలా నష్ట చేశారు అని దూపాడు మసీదు మౌలానా ఇద్రీస్ తెలిపారు అని అజాద్ అన్నారు.

ఈ పని దొంగలు చేసి ఉండరు దొంగతనానికి వచ్చేవారు సొమ్ము కోసం వస్తారు అసొమ్ము తీసుకొని వెళ్ళిపోతారు కానీ ఈ పరిస్థితి చూస్తే ఇది దొంగల పని కాదు ఏదో ఒక ఉద్దేశంతో చేసిన పని అని అజాద్ ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి దోషులను పట్టుకొని శిక్షించాలి అని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ముస్లిం మైనారిటీలు తరుపున కోరుతున్నాం.

మసీదు ,చర్చి, దేవాలయాల మీద ఇలాంటి నీచమైన పనులు చేయడానికి భయపడేలా శిక్ష విధించాలనిమన ఆంధ్ర రాష్ట్ర గౌరవాన్ని కాపాడలని ,ఇక్కడ అందరూ కోరుకుంటున్నారు



## భయం గుప్పిట్లో తమిళ్ కాలనీ
## -గ్రానైట్ క్వారీ మూసివేయాలంటూ గ్రామస్తుల ఆందోళన



జనసముద్రం న్యూస్ కరీంనగర్ ఆగస్టు 14

కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం ఆసిఫ్‌నగర్ శివారులోని సర్వే నంబర్ 278లో, తమిళ్ కాలనీ పక్కనే ఉన్న గ్రానైట్ క్వారీ స్థానికులకు ముప్పుగా మారింది. గ్రామస్తులు ఆందోళన చేపట్టారు.స్థానికుడు ఒర్సు రాజు మాట్లాడుతూ,ఇళ్ల పక్కనే ఉన్న క్వారీ వల్ల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయి. గుట్టపై నుంచి భారీ బండరాళ్లు పడే అవకాశముంది. రాత్రింబగళ్లు శబ్దాలు, దుమ్ము ధూళికారణంగాజీవనం అసహనంగా మారింది అన్నారు. దుమ్ముకారణంగాశ్వాసకోశసమస్యలుపెరుగుతున్నాయని, గుట్టపై రాళ్లు తీయడంలో ప్రాణాలపై ముప్పు తప్పదని గ్రామస్తులు వాపోయారు. క్వారీని వెంటనే మూసివేయాలని వారు డిమాండ్ చేశారు.

## సియం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న.
## కుందుర్పి నీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు.



కుందుర్పి, ఆగస్టు 14 జనసముద్రం న్యూస్:.

కళ్యాణదుర్గం ఆర్ డి ఓ కార్యాలయంలో గురువారం మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా ,చంద్రబాబు నాయుడు తో కుందుర్పి మండ్లి చెరువు సాగునీటి సంఘంఅధ్యక్షులు,పి,రామమూర్తినాయుడు,ఉపాధ్యక్షులు , కురుబ, లోకేష్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బాగంగా సాగునీటి సంఘాల యొక్క ప్రాముఖ్యత, ఈ సంఘాల నుండి చెరువులాభిరుద్దిని ఎలాచేసుకోవాలి, అలాగే భూగర్బా జలాలు పెంచడానికి మీకూఅదనపుబాధ్యతలు ఇస్తున్నాము అని వివరించారు. కాగా ఇంకా కొద్దిరోజుల నుండి భారీ వర్షాలు పడుతున్నందున చెరువులోకి భారీగా నీళ్లు వచ్చి తెగిపోయే అవకాశాలు ఎక్కవగా ఉన్నందున దానికి ప్రత్యామ్నాయంగా ఏమి చేయాలో తెలియజేశారు.


## భారీ వర్షాల పై పల్నాడు జిల్లా ప్రజలకు
## హెచ్చరిక జారీ చేసిన కలెక్టర్ అరుణ్ బాబు



జనసముద్రంన్యూస్, ఆగష్టు 14, పల్నాడు జిల్లా, నర్సరావుపేట

భారీ వర్షాల కారణంగా జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సూచించారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, నోడల్ అధికారులు మూడు రోజులు మండలాల్లో ఉండాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యంత్రాంగాన్ని ఆదేశిన్షరు. జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ నెం. 08647-252999 ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడులు



జనసముద్రం న్యూస్ ఆగస్టు 14 సత్యసాయి జిల్లా కదిరి తాలూకా తలుపుల మండలం

4 మంది అరెస్టు.. 52 పేక ముక్కలు స్వాధీనం..రూ, 7100/-, నగదు జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల తో. తలుపుల మండలం మైరాడ గ్రామం లో పేకాట ఆడుతున్న స్థావరంపై ఎస్ఐ నరసింహుడు తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు.

పేకాట ఆడుతున్న 4 మందిని అరెస్టు చేయడంతో పాటు రూ,7,100/- నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నరసింహుడు తెలిపారు. జూదరులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## నిండుకుండలా పట్లవీడు చెరువు
## బ్రిడ్జి పై నుంచి పొంగిన వాగు



జనసముద్రంన్యూస్,వెల్దుర్తి మండలం, ఆగష్టు 14:

గత రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఇక పట్లవీడు చెరువు నిండా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నిండు కుండ ను తలపిస్తుంది. దీంతో ఆ గ్రామ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెరువు నిండా నీరు వస్తే తమ పంట పొలాల్లో ఉన్న రాని బోర్లు కూడా నీటిని అందిస్తాయని, పత్తి, మిర్చి పంటలకు సరిపడా సాగునీరు అందుతోందని ఆ గ్రామ రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షం కారణంగా పట్లవీడు వాగు బ్రిడ్జి పై నుంచి నీరు పారడంతో రాకపోకలకు కొంత అంతరాయం ఏర్పడింది. పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు గ్రామాలకు వెళ్ళే ఆర్టీసీ బస్ చివరి ట్రిప్ కూడా రాత్రి వాగు బ్రిడ్జి పై నుంచి రావటంతో డ్రైవర్ హనుమంతు నాయక్ ఆర్టీసీ పై అధికారులను సంప్రదించి పట్లవీడు గ్రామం నుండే వెనక్కి తిప్పుకొని మళ్లీ మాచర్ల వెళ్ళటం జరిగింది. దీంతో యర్రబాలెం, ముటుకూరు గ్రామాల ప్రయాణీకులు పట్లవీడు గ్రామం లోనే వాగు ఉధృతి తగ్గే వరకు ఆగి తర్వాత వారి గమ్యస్థానాలకు వెళ్ళటం జరిగింది.

## రాయచోటిలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.
### జిల్లాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరిచనున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.



రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 14

అన్నమయ్య జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్, రాయచోటిలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు 2025 ఆగస్టు 15వ తేదీ ఉదయం 8:30 గంటలకు ఘనంగా నిర్వహించబడనున్నాయి.

ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి గారు అధ్యక్షత వహించనున్నారు. దేశభక్తి భావాన్ని మరింత బలపరిచే ఈవేడుకల్లోజాతీయపతాకఆవిష్కరణ, గౌరవ వందనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర కార్యక్రమాలు జరుగనున్నాయి.

జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు ఈ వేడుకలకు హాజరై దేశభక్తిని ప్రదర్శించాలని జిల్లా రెవెన్యూ అధికారి కోరారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## కాఫీ శుద్ధి కర్మ గారాన్ని తరలించవద్దు,తరలిస్తే అష్ట దిగ్బంధం 24గంటలు చింత పల్లిలో చేస్తాం

**- కాఫీ ప్రాసెసింగ్ పరిశ్రమ చెట్టి పల్లి కాదు చింత పల్లి లోనే పెట్టాలి**
**- జిల్లాకలక్టర్, దినేష్ కుమార్ కి వినతి పత్రం అందచేసిన గిరిజన సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్**



జనసముద్రం న్యూస్.ఆగస్టు తేది14

అల్లూరి జిల్లా చింత పల్లి కాఫీ శుద్ధి కర్మగారాన్ని తరలిస్తే చింత పల్లి 24 గంటలు అష్ట దిగ్బంధం చేస్తాం అని ఆదివాసి గిరిజన సంఘం. జిల్లా గౌరవాధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్. కాఫీ రైతు సంఘం నాయకులు. బౌడు కుసలవుడు హెచ్చరించారు.,బుధవారంచింతపల్లి మండలంలోని గొందిపాకలపంచాయతీగ్రామంలోఅల్లూరిసీతారామ రాజు అనుసరుడైన బోనంగి పండు పడాల్ 135వ జయంతి సందర్భంగా అధికారిక పూర్వకంగా వచ్చారు ఈ సందర్భంగా కాఫీ పల్పిన్ యూనిట్ పైన వినతిపత్రం సమర్పించడం జరిగింది. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కి(ఐ. ఏ. ఎస్.బి) అల్లూరి జిల్లా పాడేరు. చింతపల్లి( క్యాంప్ )...... విషయం. చింతపల్లి మండలంలో కాఫీ శుద్ధి కర్మాగారాన్ని ఇక్కడేఉంచాలని ఈ ప్రాంతం నుంచి తరలించవద్దని అల్లూరిజిల్లా లో అంతర పంటగా ఉన్న కాఫీ చింతపల్లి జీకే వీధి మండలాలలో వేల ఎకరాలలో ఐటీడీఏ పరిధిలో సాగు అవుతున్నది. తద్వారా ఆర్థికంగా గిరిజన కుటుంబాలు ఇప్పుడిప్పుడే ఎదుగుదలకు దోహదపడుతున్నాయి, నూతనంగా ఏర్పడిన అల్లూరి జిల్లాలో పెద్దగా పరిశ్రమలు లేవు. గిరిజనులు సాగు చేస్తున్న. కాఫీ. మిరియాలు. పసుపు. మొక్కజొన్న. చింతపండు. అడ్డాకులు. చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పి గిరిజన యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే గిరిజన ప్రాంతం ఆర్థికంగా మరొక ముందడుగు వేసి అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాం. వేలాది మంది గిరిజన యువతి యువకులు ఉపాధి లేక ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలో చింతపల్లిలో సుమారు పది కోట్లు పైబడి నెలకొల్పిన కాఫీ శుద్ధి కర్మాగారం నర్సీపట్నం ప్రాంతానికి తరలిస్తున్నట్టు తెలియ వచ్చింది. ఇదే జరిగితే రిజనుల యొక్క ఆశలను నిరాశపరిచి నట్టు అవుతుంది. 100% ఉద్యోగాలను ఇచ్చే జీవో నెంబర్ 3 రద్దు కావడం జరిగింది. హైడ్రాల్ పవర్ ప్రాజెక్టుల పేరుతో నీళ్లను కూడా తీసుకుపోవటానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. కనీసం ఈ ప్రాంతంలో కాఫీ రైతులు పండిస్తున్న పంటలను కూడా శుద్ధి చేసే కర్మగారాన్ని ఉంచకపోతే గిరిజనులు నిరాశ గురై మరో ఆలోచనకి గురయ్యాయే అవకాశం ఉంటుంది. 5 షెడ్యూల్ ప్రాంతంలో పూర్తి అధికారం గిరిజనులకే తప్ప మరి ఏ ఇతర సంస్థలకు ప్రభుత్వానికి లేదు. గిరిజన ప్రాంతంలో పిసా గ్రామసభ అధికారాలు బలంగా ఉన్నాయి. ఈ తరుణంలో ఈ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ శుద్ధి కర్మాగారాన్ని ఇక్కడ నుండి తీసుకు వెళ్లడం అంటే గిరిజన చట్టాలకు హక్కులకు భంగం కలిగించడమే గాక గిరిజన ప్రాంతానికి అన్యాయం చేయడమే అవుతుందని కలక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని ఆదివాసి గిరిజన కాఫీ రైతుల తరఫునుంచి కోరుతున్నాట్లు తెలియ జేశారు. కాఫీ శుద్ధి కర్మాగారం కాపాడుకోవడం కోసం అవసరమైతే. చింతపల్లి మండలం 24 గంటలు అష్ట దిగ్బంధం చేయటానికి కూడా వెనకాడ బో మని తెలియజేస్తున్నాం.. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ. కాపీ శుద్ధి కర్మాగారాన్ని ఇక్కడి నుంచి తరలించేది లేదని అవసరమైతే ఇంకో పది కోట్లు పెట్టుబడి పెట్టేందుకు నేను ప్రయత్నిస్తున్నానని ఇచ్చిన దరఖాస్తుకు సమాధానం ఇచ్చారు. అభినందనలతో బోనంగి చిన్నయ్య పడాల్. ఆదివాసి గిరిజన సంఘం అల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు. పాడేరు....... పాంగి ధనుంజయ్. జిల్లా ఉపాధ్యక్షులు ఆదివాసి గిరిజన సంఘం... బౌడు కుశలవుడు. కాఫీ రైతు సంఘం జిల్లా ప్రతినిధి. ఆదర్శ రైతు చింతపల్లి. జనకని కనకారావు. కాఫీ రైతు సంఘం జిల్లా ప్రతినిధి గొందిపాకలు. పాల్గొన్నారు.

## శివాలయ గోపుర కలశంకు ఆర్థిక వితరణ చేసిన అంజి

**-రూ,22500లు ఆలయ కమిటీ సభ్యులకు వితరణ.**
**-ఆర్థిక వితరణ దాతను అభినందించిన కమిటీ సభ్యులు.**
**-వితరణ దాతలు మరింత ఆర్థిక వితరణ చేయడానికి ముందుకు రావాలి.**



కుందుర్పి, ఆగస్టు 14 జన సముద్రం న్యూస్:.

మండల కేంద్రమైన కుందుర్పి గ్రామ శివారులో భద్ర కుంట సమీపంలో వెలసిన శ్రీ గుమ్మటం శివాలయానికి గోపురం కలశం నిర్మించడానికి కమిటీ సభ్యులు సంకల్పించారు. ఈ క్రమంలోనే కుందుర్పి గ్రామానికి చెందిన చాకలి ,అంజి గురువారం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రూ 22,500 రూపాయల నగదు కమిటీ సభ్యులకు అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. వితరణ దాతను కమిటీ సభ్యులు హర్ష వ్యక్తం చేసి అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

దాత కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆ దేవుడు చల్లగా దీవించాలని కోరారు.. గురువారం కర్ణాటక రాష్ట్రంలో చిత్ర దుర్గం జిల్లాలోని నాయక నెట్టి గ్రామంలో వితరణ దాత ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఆలయానికి గోపురం పైన ఐదు అడుగుల ఎత్తు గల కంచు మెటల్ ది రూ,45 ,000వేల రూపాయలు విలువ చేసేదాన్ని కొనుగోలు చేశారు. కాగా ఈ కలశం కొనుగోలునుకు అంజి రూ,22,500 వితరణ చేయగా,, మిగిలిన డబ్బులు సగము ఎవరైనా భక్తి భావం ఉన్న దాతలు, సమాజ సేవకులు, కానీ వితరణ చేయాలని వారు పిలుపునిచ్చారు. అతి పురాతన ఘన చరిత్ర కల బద్రరకుంట వద్ద 75 అడుగులు ఎత్తు గల గుమ్మటం శివాలయం శిథిల వ్యవస్థకు చేరింది. ఈ క్రమంలోనే ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు ఆర్థిక వితరణతో రూ,ఒక లక్ష 60,000 లు నగదును వితరణ చేయగా, ఇనుప కడ్డీ సిమెంటును, అందజేశారు.అయితే రూ, ఒక లక్ష 70 వేల 500 రూపాయలు వెచ్చించి ఆలయ అభివృద్ధి శిఖరాగ్ర పనులు సుందరంగా మరమ్మతులు చేశారు. ఈ ఆలయం సుమారు 800క్రితం జైనుల కాలం హయాంలో హిందూ ఇస్లామిక్ సమ్మేళనం తరహాలో ఆనాడు అత్యంత శోభాయ మానంగా శివాలయాన్ని నిర్మించిన విషయం పాఠకులకు విధితమే. నాడు ఈ ఆలయం ఓవెలుగు వెలిగి నేడు కళాహీనంగా నెలకొంది. తద్వారా కుందుర్పి గ్రామ పురాతన ఆలయాలు అపార ఘన చరిత్ర ఆలయాలు పరిరక్షణను గత పూర్వవైభవం తీసుకొచ్చేలా కొంతమంది గ్రామ యువకులు కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో చాకలి,అంజి, కె, మద్రి స్వామి, కే ,రాందాస్, జర్నలిస్ట్, బి ,కోదండరాములు, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట జడ్పీటీసి ఉప ఎన్నికల్లో 62 67 కోట్ల మెజార్టీతో గెలుపొందిన టీడిపి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి
## ఒంటిమిట్టలో అంబరాన్ని అంటిన సంబరాలు






ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్, ఆగస్టు 14:

ప్రతిష్టాత్మకంగా గురువారం జరిగినఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి 6267 కోట్ల మెజార్టీతో విజయం సాధించారు దీంతో ఒంటిమిట్టలో టిడిపి శ్రేణులు చేసినసంబరాలు అంబరాన్ని తాకాయి ఒంటిమిట్ట హరిత హెూటల్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో పెద్ద కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు అనంతరం ర్యాలీగా పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ బ్యాండ్ డప్పుల మధ్య ఊరేగింపుగావెళ్లిపోదాం దర్శించుకున్నారు రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి జడ్పిటిసి కి రాజీనామాచేయడంతోఈఉపఎన్నికలుఅనివార్యమయ్యాయి ఒంటిమిట్ట మండలంలో 24606 కోట్లు ఉండగా మంగళవారం జరిగిన ఎన్నికల్లో 20062 కోట్లు పోలయ్యాయి ఇందులో ముద్దు కృష్ణారెడ్డికి 12,708 ఓట్లు బాగా వైసిపి అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి కి 6513 ఓట్లు వచ్చాయి మిగిలిన ఓట్లు కాంగ్రెస్ స్వతంత్ర అభ్యర్థులకు వచ్చాయి 6 267 కోట్ల మెజార్టీతో టిడిపి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి ఘనవిజయం సాధించారు ఒంటిమిట్ట జెడ్పిటిసి ఎన్నికల ఫలితాలు రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ లేపాయి అందరి దృష్టి ఒంటిమిట్ట ఎన్నికల ఫలితాలపై పడింది ముఖ్యంగా ఈ ఎన్నికలు అధికార పార్టీకి రెఫరాండమని రాజకీయ వర్గాలు భావించాయి ఒంటిమిట్టలో రాష్ట్ర మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులుజగన్మోహన్ రాజు ఒంటిమిట్ట మండలంలో మకాం వేసి ఓటింగ్ సరళిని తెలుగుదేశం

అనుకూలంగా మార్చగలిగారు ఎన్నికల ప్రచారంలో మంత్రులు మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి బిసి జనార్దన్ రెడ్డి మంత్రి ఫరూక్ ఎమ్మెల్యేలు టిడిపి నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు ఎన్నికల ప్రచారంలో వైసిపి ముందున్నప్పటికీ మంత్రులు ఒంటిమిట్ట మండలంలోమకాంవేసిఓటర్లనుటిడిపికి ఆకర్షించేలా చేశారు ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో తనను అఖండ మెజార్టీతో గెలిపించిన ఒంటిమిట్ట మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు అంతేగాక తన గెలుపుకు కృషి చేసినమంత్రులకుఎమ్మెల్యేలకునాయకులకుకార్యకర్తలకుఅభిమానులకు ధన్యవాదాలు తెలిపారు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు

## ఒంటిమిట్ట టిడిపి నాయకులు సంబరాలు



ఒంటిమిట్ట,జనసముద్రం న్యూస్, ఆగస్టు 14:

జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పులివెందుల అభ్యర్థి మారెడ్డి. లతారెడ్డి, ఒంటిమిట్ట అభ్యర్థి అద్దులూరి. ముద్దుకృష్ణ రెడ్డి అఖండమెజార్టీతో గెలిచి నందుకు గురువారం నరవకాటిపల్లి, అరుంధతికాలనీలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు సంబరాలు చేసుకున్నారు.

బాణసంచాకాల్చినారు.కేకు కోసి ఒకరికిఒకరు తినిపించుకున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు పాల్గొన్నారు అందరి సమిష్టికృషితో గెలుపును అందుకున్నామని నరవకాటిపల్లి అరుంధతికాలనీ నాయకులను అభినందించారు.

సీనియర్ నాయకులు ఎస్. గఫార్ రహిమాన్ మాట్లాడుతూ న్యాయం, ధర్మం గెలిచిందని, ఈ గెలుపు పార్టీకి అంకితం అన్నారు.

ఈకార్యక్రమంలో మండలతెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి. రాయుడు, తెలుగుదేశం నాయకులు చిన్నవెంకటరెడ్డి,నరవకాటిపల్లి తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షులు పిచ్చయ్య, ఉపాధ్యక్షులు ఎం. రవిశంకర్, మాజీ ఉప సర్పంచ్ బి. నాగరాజు, మాజీ ఎం.పి.టి.సి. వి. నరసింహ, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎస్. గఫార్ రహిమాన్, ఎస్సి సెల్ సభ్యులు ఎం. పెద్దసుబ్బయ్య, వి.వెంకటసుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు రాజాయాదవ్, మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకుడు రాజా రెడ్డి, జనసేన పార్టీ యువ నాయకుడు వి. సురేష్ కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# రెండు జెడ్పిటిసిలను టిడిపి కైవసం చేసుకోవడం తో మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డికి సీట్లు తినిపించిన కార్యకర్తలు

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 14:**
12వ తేదీ జరిగిన ఉమ్మడి కడప జిల్లా ఉప ఎన్నికలలో పులివెందుల జడ్పిటిసి మరియు ఒంటిమిట్ట జడ్పిటిసి స్థానాలని టిడిపి ఘన విజయం సాధించడంతో ఆనందం వ్యక్తం చేస్తూ.. రాయచోటి టిడిపి పార్టీ కార్యాలయంలో మంత్రివర్యులు సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి కి స్వీట్ తినిపిస్తున్న టిడిపి కార్యకర్తలు

ఈ కార్యక్రమంలో గురుస్వామి సోడి వెంకటేశ్వర్లు, కావలి ఆంజనేయులు, రామచంద్ర కిరణ్ సునీల్, ధన



పాల్గొన్నారు

# బుడమేరును పరిశీలించిన డీఎస్పీ



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఆగస్టు.14:**
నందివాడ మండలం పుట్టగుంట వద్ద గల బుడమేరును పరిశీలించిన గుడివాడ డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ధీరజ్ వినిల్. గుడివాడ హనుమాన్ జంక్షన్ రహదారిలోని బుడమేరు కాలువకు ఎగువ నుండి వస్తున్న నీటి వరవడి వంతెన క్రింది భాగాన్ని ఆనుకుని ప్రవహిస్తునడంతో వంతెన వద్ద రాకపోకలను డీఎస్పీ పరిశీలించారు.

ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన మాట్లాడి నీరు వంతెన పైనుండి ప్రవహిస్తే చేపట్టవలసిన చర్యల గురించి చర్చించారు.

ఈ సందర్భంగా గుడివాడ లోని నాగవరప్పాడు వద్ద భారీ వాహనాలు ఈ వంతెనపై నుండి వెళ్లకుండా సిబ్బందిని నియమించారు.

బుడమేరు వంతెన వద్ద కూడా నందివాడ పోలీసులను నియమించి రాకపోకలలో ఎటువంటి జాప్యం, ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.

డిఎస్పి ధీరజ్ వినీల్ తో పాటు నందివాడ ఎస్సై శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పులివెందుల జడ్పిటిసి విజయోత్సవ సంబరాలు చేసిన కూటమి నాయకులు

**జనసముద్రం న్యూస్. ఆగస్టు.14:**
ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో పులివెందుల జడ్పిటిసి విజయోత్సవ సంబరాలు నాయకులందరూ పులివెందుల గడ్డ తెలుగుదేశం అడ్డా అంటూ సంబరాలు చేసుకున్నారు.

ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గోపాలపురం ఏ ఎం సి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మారాజుకార్యక్రమంలో ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు , రామన్న గూడెం సొసైటీ చైర్మన్ బొబ్బా రాము ,సీనియర్ నాయకులు ఏపూరి దాలయ్య ,పసుమర్తి రతీష్ ,గ్రామ ఎంపీటీసీసభ్యులు కొయ్యలముడి వెంకట సరిత రామ్మోహన్ రావు ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , ఇమ్మడి రత్నాజీ , నాదెళ్ల



సురేంద్ర , గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు ,పాకలపాటి శ్రీను ,వాసిరెడ్డి ప్రసాద్ , గువ్వల మావు ళ్ళు ,గరిమెళ్ళ రాంబాబు , ఆచంట సత్యనారాయణ ,మద్యాన్నపు దుర్గారావు , బోట్ల సాయి ,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ద్వారకాతిరుమలలో ఘోర రోడ్డు ప్రమాదం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 14 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల గ్రామంలో బుధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్వారకాతిరుమల గుడి సెంటర్ వద్ద నుంచి ప్రయాణిస్తున్న కాకినాడకు చెందిన లారీ ముందు వెళ్లుతున్న రెండు కార్లను ఢీకొట్టి, ఆ తర్వాత దేవస్థానం బస్టాండ్ వద్ద నిలిపి ఉంచిన టాటా మ్యాజిక్ ఆటోని ఢీ కొట్టింది. ఆటో వెళ్లి విద్యుత్ స్తంభానికి తగలడంతో స్తంభం విరిగిపోయింది.ప్రమాద సమయంలో ఆటోలో ఒక్కడై డ్రైవర్ నిద్రలో ఉన్నాడు. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు మరియు ప్రాణాపాయం తప్పింది.
అయితే, లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండి నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు గుర్తించారు. అతను డివైడర్‌ను ఎక్కించి, ఆపై కుడివైపున ఆగి ఉన్న టాటా మ్యాజిక్ ఆటోని ను ఢీకొన్నట్లు తెలుస్తుంది.ఈ ప్రమాదంపై స్పందించిన ఎస్ఐ సుధీర్ బృందం లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

# పాలగోరి గూడెం భూములను సర్వే చేయాలని తాసిల్దార్ కార్యాలయం ముందు

## పి డి ఎస్ యు ఆధ్వర్యంలో నిరసన పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఆగస్టు 14:**
జన్నారం మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు పిడిఎస్ యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు
ఎమ్మార్వోకి వినతిని అందజేశారు
ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం మాట్లాడుతూ
ఈనెల 9వ తారీఖున పాల గోరిగూడెం ఆదివాసులను వారి భూముల నుండి వెళ్లగొట్టారు, వారి ఇళ్లను కూల్చారు, వారి పైన కేసులు పెట్టారు
కాబట్టి కవ్వాల్ అభయారణ్యంలోని పాలగోరి గూడెం ఆదివాసీల భూముల మీద సర్వే నిర్వహించి వారికి చెందాల్సిన భూములను వారికి అప్పగించాల్సిందిగా వాటికి హద్దులు వేసి కంచెవేసి ఇవ్వాల్సిందిగా ఎమ్మార్వో ని కోరారు
ఈ కార్యక్రమంలో నాయకులు




మార్పుకోల శంకర్,రోహిత్, అభినయ్, వినయ్,శివ తదితరులు పాల్గొన్నారు

# గీతా విద్యాలయంలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లింగారావు మాట్లాడుతూ శ్రీ కృష్ణుడు భగవద్గీతలో అర్జునుడికి మార్గదర్శకంగా ఉపదేశించిన మాటలలో కొన్ని అయినా కర్మ నిర్వహణ, ధర్మం, జ్ఞానం మొదలైన విషయాల గురించి చెప్తూ మనం కూడా అదే మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# న్యాయానికి అన్యాయానికి జరిగిన యుద్ధంలో న్యాయం విజయం సాధించింది

## ఒంటిమిట్ట జెడ్పిటిసి అభ్యర్థి విజయం ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి నారా లోకేష్ కు బహుమతి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్, ఆగస్టు 14:**
, "న్యాయానికి – అన్యాయానికి మధ్య జరిగిన ఈ రాజకీయయుద్ధంలోప్రజలున్యాయాన్నిఎంచుకున్నార ని రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. ఒంటిమిట్ట జడ్పిటిసి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి విజయ అనంతరం గురువారంఒంటిమిట్ట హరిత హొటల్ నుండి ర్యాలీగాకోదండ రామునిదర్శించుకున్నారు
అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, మరియు యువనాయకుడు నారా లోకేష్ కి అంకితమిచ్చే విజయం" అని పేర్కొన్నారు. ఒంటిమిట్ట టిడిపి అభ్యర్థి విజయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి నారా లోకేష్ కు బహుమతిగా ఇస్తున్నట్లు ప్రకటించారు
విజయానికి కారణమైన స్థానిక నాయకులు, కార్యకర్తల కృషిని గుర్తు చేస్తూ, రాజంపేట అసెంబ్లీ ఇన్‌చార్జి చెమ్మర్తి జగన్ మోహన్ రాజు, మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, బొబ్బిలి రాయుడు నల్లగొండు వెంకటసుబ్బారెడ్డిఇతర నాయకులు,



కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.
అలాగే మంత్రి మాట్లాడుతూ, "ఒంటిమిట్ట చెరువుకు సోమశిల వెనుక జలాల నుండి నీటి సరఫరా చేస్తాం. మత్స్యకారుల సమస్యలు, భూకబ్జాలు, రెవెన్యూ అధికారుల అవినీతి వంటి అంశాలపై ముఖ్యమంత్రి దృష్టిని తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటాం" అన్నారు. రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నర్సయ్య మాట్లాడుతూ ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షుడు జగన్మోహన్ రాజు లకు టిడిపి విజయాన్ని అంకితం చేస్తున్నట్లు తెలిపారు భూ కబ్జాదారులు



ఎర్రచందనం స్మగ్లర్లు కు అరాచకాలకు అడ్డుకట్ట వేశామన్నారు ఒంటిమిట్ట టిడిపిలో అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ సమిష్టి కృషితో టిడిపి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డిని గెలిపించామన్నారు
ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు హరిత హొటల్ నుండి కోదండరామాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ముఖ్యంగా, నాయకులంతా ఏకతాటిపై నిలబడి పార్టీ విజయాన్నికాపాడాలని,ప్రజలసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగు వారికి సహాయమందిస్తా:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఆగస్టు.14:**
ఎమ్మెల్యే రాము సహకారంతో...మస్కట్లో అష్టకష్టాలు పడిన మహిళకు విముక్తి
సురక్షితంగా స్వదేశానికి చేరుకున్న జొన్నపాడు మహిళా...
ఎమ్మెల్యే రాము సహకారంతో వెట్టిచాకిరి నుండి విముక్తి పొందాను... బాధిత మహిళ
సురక్షితంగా స్వస్థలానికి చేర్చిన మంత్రి లోకేష్, ఎమ్మెల్యే రాములకు రుణపడి ఉంటా:కన్నీటితో బాధిత మహిళ
పొట్ట చేతపట్టుకుని ఒమన్ దేశం రాజధాని మస్కట్ వెళ్లి కష్టాలు పడిన ఓ తెలుగు మహిళ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవతో తిరిగి సురక్షితంగా స్వదేశానికి చేరుకుంది.
నందివాడ మండలం జొన్నపాడు గ్రామంలోని సొంత ఇంటికి చేరుకున్న బాధిత మహిళా దుర్గ.... గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రామును కలిసి ఆయనకు, రాష్ట్ర విద్యా మంత్రి నారా లోకేశ్ కు కృతజ్ఞతలు తెలిపింది. మీరు సహాయం అందించుకుంటే నా పరిస్థితి ఊహించుకోవడానికే కష్టంగా ఉందని ఎమ్మెల్యే వద్ద బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేసింది.
ఈ సందర్భంగా బాధిత మహిళా దుర్గకు మనో ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే రాము... స్వయం ఉపాధికి ప్రభుత్వపథకాలనుండిసహకారం అందిస్తామన్నారు.



తెలుగువారు ముఖ్యంగా గుడివాడ నియోజకవర్గానికి చెందిన వారు ప్రపంచంలో ఎక్కడ సమస్యల్లో ఉన్న తన శక్తి మేరకు వారికి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి నేతలందరికీ ప్రజా సంక్షేమమే ముఖ్యమన్నారు. ప్రజలు సమస్యలపై ప్రజావేదిక కార్యాలయానికి ఎప్పుడైనా రావచ్చని,సమస్యలనుపరిష్కరించేందుకుకార్యాలయ ంలో ప్రత్యేక వ్యవస్థను అందుబాటులో ఉంచినట్లు ఎమ్మెల్యే రాము తెలియచేశారు.
అనంతరం బాధిత మహిళ దుర్గ తన ఆవేదనను మీడియా వద్ద వ్యక్తం చేసింది... గ్రామంలో బిర్యానీ బండి నడుపుతూ జీవనం సాగించేదానినని,తనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలిపింది. అప్పులు పాలై కష్టాల్లో ఉన్న తనకు ఓ ఏజెంట్ చెప్పిన మాటలు విని ఆరు నెలల క్రితం మస్కట్ వెళ్ళినట్లు చెప్పింది.
తనకు విమాన టికెట్లు మాత్రమే కొనిచ్చారని ఆ తర్వాత ఆరు నెలలుగా జీతం కూడా ఇవ్వలేదని బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. చివరికి అనారోగ్యం పాలైనా పట్టించుకోకుండా పలు చోట్ల వెట్టి చాకిరీ చేయించేవారని తెలిపింది. తాను స్వదేశానికి వెళ్ళిపోతానంటే కొట్టేవారని, ఇంటికి వెళ్లాలంటే మూడు లక్షలు ఇవ్వాలని ఏజెంట్ బెదిరించేదని బాధిత మహిళా తెలిపింది.

నా కష్టాన్ని కుటుంబ సభ్యులకు తెలుపగా వారు గుడివాడలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాముని కలిసి సహాయం చేయాలని విజ్ఞప్తి చేయగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మంత్రి లోకేష్ ద్వారా ఇండియన్ ఎంబసీ ప్రతినిధులతో మాట్లాడి తనకు వెట్టి చాకిరి నుండి విముక్తి కల్పించారని తెలిపింది.

ఈనెల 8వ తేదీన శంషాబాద్ రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో దిగి తనకు ఆరోగ్యం బాగోక పోవడంతో అక్కడే వైద్య పరీక్షలు చేయించుకుని నేడు గుడివాడకు చేరుకున్నానన్నారు.తనను సురక్షితంగా స్వస్థలానికి చేర్చడానికి కృషి చేసిన నారా లోకేశ్, రాము లకు రుణపడి ఉంటానని స్పష్టం చేసి దుర్గ కన్నీటి పర్యంతమైంది.

# పులివెందుల జడ్పిటిసి గెలుపు.. ఒంటిమిట్ట గెలుపు చంద్రబాబు నాయుడు పరిపాలనకు ప్రజలు ఇచ్చిన బహుమతి

**- రిగ్గింగ్ల సంస్కృతి అవకాశం లేక వైసిపి తలుపులు వేసుకుని ఇంట్లో కూర్చుంది కేంద్ర బలగాలు కాదు అంతర్జాతీయ బలగాలు పెట్టినా కూడా వైసిపి ఎప్పుడు గెలవదు...**
**- వైసిపి దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసినందుకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి ఒంటిమిట్టలో ప్రజలు జేజేలు పలుకుతున్నారు.**
**-గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి**

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 14**
పులివెందుల ప్రజలకు ఈ ఎన్నిక స్వాతంత్రాన్ని ఇచ్చిందని గత 30 ఏళ్లలో వైయస్ కుటుంబ పాలనలో నలిగిపోయిన పులివెందుల ప్రజలు సంకెళ్లు తెంచుకొని ప్రజాస్వామ్యానికి నాంది పలికారని గాజుల ఖాదర్ భాషా పేర్కొన్నారు
గురువారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...
గత ప్రభుత్వంలో విధ్వంసం సృష్టించడం దారుణాలు చేయడం హత్యలు చేయడం వల్ల ప్రజలు విసిగే త్తి



పోయారని సొంత నియోజకవర్గ ప్రజలే జగన్మోహన్ రెడ్డి ని నమ్మేందుకు సిద్ధంగా లేరని దానికి నిదర్శనం పులివెందుల జడ్పిటిసి ఎన్నిక అని తెలిపారు వైసిపి హయాంలో బడుగు బలహీనవర్గాలను దారుణంగా వేధించారని దానికి తగిన విధంగా దేవుడు ఈరోజు గుణపాఠం చెప్పారని తెలిపారు చంద్రబాబు నాయుడు కి విమర్శించే స్థాయి జగన్మోహన్ రెడ్డి కి లేదని ప్రజాస్వామ్యం తెలియకపోయినా పులివెందుల ప్రజలకు బాగా తెలుసు అని తెలిపారు కడప జిల్లాలో వైయస్ కుటుంబం 50 ఏళ్ల అరాచకాలు హింసకి తెరపడిందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి వైసిపి నాయకులకు ప్రజాస్వామ్యబద్ధంగా తగిన గుణపాఠం చెప్పారని ఒంటిమిట్టలో భారీ మెజార్టీ రావడానికి కారణం ఆయన కృషి కి తగిన ఫలితం అని తెలిపారు పులివెందుల ఒంటిమిట్టలలో ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా ఓటేశారని వచ్చే ఎన్నికల్లో కూడా పులివెందులలో కుటుంబదే విజయం అని చెప్పారు సిపిపై ఎంత వ్యతిరేకత ఉన్నదో
ఈ ఎన్నికల బట్టి స్పష్టమవుతుందని చెప్పారు
పోలీసులపై ఇష్టం వచ్చినట్లు విమర్శించడం సబబు కాదు అని చెప్పారు చంద్రబాబు నాయుడు క్రమశిక్షణతో బాబా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారంగా ఆయన అడుగుజాడలలో నడుస్తున్నారని చెప్పారు పులివెందుల ఒంటిమిట్టలో టిడిపిని భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు
ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇర్షాద్ రోఫా షరీఫ్ కొండ బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు

# ద్వారకాతిరుమలసొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 14 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర విశాల సహకార సంఘం అధ్యక్షులుగా పోలిన శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు పాల్గొని చైర్మన్ పోలిన శ్రీనివాస్ మరియు సభ్యులు చిలుకూరి సూర్యవతి ,లంక బత్తుల మహేశ్వరి లతో ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రైతులందరికీ అందుబాటులో ఉంటూ పెద్దల సూచనలు సలహాలు పాటిస్తూ సొసైటీ ని అభివృద్ధి పదం లో నడుపుతానని అన్నారు. తనకు సహకరించినవారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నాయకులు ఆయన్ని సత్కరించి స్వామివారి పవిత్రాలను అందించారు. గజమాలతో ఆయన్ని ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు ,మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ,దేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులుఆంద్రు అనిల్ , ఏ ఎం సి వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు , మాజీ జెడ్పిటిసి దేవరపల్లి వీరాస్వామి చౌదరి ,గోపాలపురం నియోజకవర్గ నాయకులు పసుమర్తి రతీష్ ,మాజీ ఎంపీపీఏపూరిదాలయ్య,జడ్పిటిసిచిగురుపల్లిశ్యామ్యు లు , నల్లజర్ల మాజీ ఎంపీపీ కమ్ముల ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ ,మండల పార్టీ ఉపాధ్యక్షులు గురజాల చంద్రరావు , దేవరపల్లి సొసైటీ చైర్మన్, ఉప్పులూరి రాము ,రామన్నగూడెం సొసైటీ చైర్మన్ బొబ్బా రాము ,గుండుగోలనుకుంట సొసైటీ చైర్మన్ అద్దంకి శేఖర్ , ద్వారక తిరుమల సర్పంచ్ కుంటం స్వర్ణలత, సీనియర్ నాయకులు ఇమ్మడి రత్నాజీ ,నాదెళ్ల సురేంద్ర,మాజీ సొసైటీ చైర్మన్ గంటా శ్రీనివాసరావు ,మాజీ పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు మొగతడకల శ్రీనివాసరావు , జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కోట అంజిబాబు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు పాకనాటి శేషు, తేలు భరత్, పంచాయతీ వార్డు సభ్యులు బొండాడ సత్తిబాబు, మూలకాల కిరణ్ కుమార్, గువ్వల మావుళ్ళు,అన్ని గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పుట్టగుంట వంతెన వద్ద బుడమేరు వరద ప్రవాహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

- కూటమి ప్రభుత్వ ముందస్తు చర్యలతో... సజావుగా బుడమేరులో వరద ప్రవాహం:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
- పుట్టగుంట వంతెన వద్ద బుడమేరు వరద ప్రవాహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే...
- వరద ఇన్ ఫ్లో వివరించిన అధికారులు...
- వరద ఉధృతికి కోతకు గురైన 216ఎన్.హెచ్ రహదారికి.మరమ్మత్తులపనులుసత్వరమే ప్రారంభమవుతాయి



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఆగస్టు.14:**

సీఎం చంద్రబాబు నాయకత్వంలో బుడమేరు శివారు వరకు... ఆధునీకరణ పనులు చేపడతాం ప్రస్తుతానికి పరిస్థితి అదుపులో ఉంది... రైతులు, ప్రజలు ఆందోళన చెందనవసరం లేదు

సీఎం చంద్రబాబు ఆదేశాలతో కూటమి ప్రభుత్వం చేపట్టిన ముందస్తు చర్యల వల్ల.... భారీ వర్షాలు కురిసిన బుడమేరులో అవాంతరాలు లేకుండా వరదప్రవాహంఉధృతంగా ముందుకు సాగుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.

నందివాడ మండలం పుట్టగుంట వంతెన వద్ద బుడమేరులో వరద ఉధృతిని అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాము గురువారం ఉదయం పరిశీలించారు. ఎగువ నుండి వస్తున్న వరద ఇన్ ఫ్లో వివరాలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఎప్పటికప్పుడు వరద వివరాలను తెలియజేయాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు.

ముందుగా బుడమేరు ఉధృతికి కోతకు గురైన 216 ఎన్.హెచ్, పి ఎన్ వి రహదారినీ పరిశీలించిన ఎమ్మెల్యేరాము. డి.ఈ ఎన్.హెచ్ సత్యనారాయణతో ఫోన్లో మాట్లాడి.... రహదారికి సత్వర మరమ్మత్తులు చేపట్టాలంటూ సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ గతంలో కొద్ది వర్షాలకే బుడమేరులో వంతెన పైనుండి వరద నీరు ప్రవహించేదని, గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురిసిన, ఎగువ నుండి భారీగా వరద నీరు వస్తున్న నాటి పరిస్థితులు ఇప్పుడు కనిపించడం లేదన్నారు.

సీఎం చంద్రబాబు ఆదేశాలతో చేపట్టిన ముందస్తు చర్యల వల్ల బుడమేరులో అవాంతరాలు లేకుండా వరదనీరు సాఫీగా ముందుకు సాగిపోతుందన్నారు.

ప్రభుత్వ చర్యలపై రైతులు కూడా హర్షం వ్యక్తం చేస్తూ తనకు ధన్యవాదాలు చెబుతున్నారని ఎమ్మెల్యే రాము తెలిపారు. ఎప్పటికప్పుడు వరద ప్రవాహాన్ని పర్యవేక్షిస్తున్నామని ప్రస్తుతానికి పరిస్థితి అదుపులోనే ఉందని రైతులు ప్రజలు ఎవరు ఆందోళన చెందనవసరం లేదని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు.కోతకు గురైన రహదారి మరమ్మత్తులకు మెటీరియల్ వస్తుందని, సత్వరమే ఈ పనులు కూడా జరుగుతాయన్నారు.

భవిష్యత్తులో విజయవాడ... బుడమేరు పరివాహక వరద ఇబ్బందులు తెలపకుండా... రానున్న రోజుల్లో శివారు పెదఎడ్లగాడి వరకు బుడమేరు ఆధునీకరణ పనులను సీఎం చంద్రబాబు నాయకత్వంలో చేపడతామన్నారు.

మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, నందివాడ టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, డ్రైనేజీ శాఖ డీఈ నాగేంద్ర కుమార్, ఏఈ అనిల్, ఆర్& బి డి ఈ కామేశ్వరరావు, డిటి కిషోర్,టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, గోకవరపు సునీల్, సింగరాల రాధాకృష్ణ, యార్లగడ్డ రవిబాబు, ఉప్పల వెంకటేశ్వరరావు,కొండపల్లి రాఘవరెడ్డి, రామదేనివేణు,శ్రీనివాసరావు,ఏసుపాధం, అంజిరెడ్డి, మురళి, మద్దాలి ఈసాక్, దాసరీ రాంబాబు, లభాను ప్రసాద్, రమణ, పలకలేటి వెంకట సతీష్, ఖద్గ రామారావు, సాల్మాన్ రాజ్, పలువురు రైతులు, నీటి సంఘాల అధ్యక్షులు, పలువురు అధికారులు ఎమ్మెల్యే రాము పర్యటనలు పాల్గొన్నారు.

# గోదావరి నది నీటి ప్రవాహాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

## భారీ వర్షాల దృశ్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.





**( జగిత్యాల జిల్లా,జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**

ధర్మపురి వద్ద గోదావరి నది ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్ ఈరోజు గోదావరి నది ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నది వద్ద ప్రస్తుత నీటి మట్టం, ప్రవాహం వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీటి ప్రవాహం కొనసాగుతున్న దృష్ట గోదావరి యొక్క నీటి ప్రవాహం ఉధృతంగా ఉంటుంది కావున గోదావరి నది యొక్క ప్రవాహాన్ని చూడడానికి, నదిలో దిగడం గాని నది వద్ద సెల్ఫీలు, ఫోటోలు తీసుకోవడం చేస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున నది వద్దకు వెళ్ళకూడదు అని ప్రజలకు సూచించారు. ప్రజలు నీటి ఉధృతిని అంచనా వేయకుండా స్నానాలు చేయడానికి నది లోపలికి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

పోలీస్,రెవెన్యూ, మున్సిపల్, ఆలయ అధికారులు సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండాలని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా చైతన్య పర్చాలని సూచించారు.

ఎస్పీ వెంట ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్.ఐ ఉదయ్ కుమార్, ఆలయ చైర్మన్ రవీందర్, ఈవో శ్రీనివాస్, ఎం ఆర్ ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం అమలుపై పూతలపట్టులో రైతుల భారీ ట్రాక్టర్ ర్యాలీ.."

- "ట్రాక్టర్ నడిపిన ర్యాలీని ప్రారంభించిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్.."
- "రైతుల కష్టం తెలిసిన నాయకుడు చంద్రబాబు నాయుడు.."
- "అన్నదాత సుఖీభవ పథకం రైతు గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచే పథకం.."
- "రైతు భవిష్యత్తే కూటమి ప్రభుత్వం ప్రధాన కర్తవ్యం.."
- "ఇచ్చిన హామీ నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది.. "
- "పూతలపట్టు శాసనసభ్యులు డా.కలికిరి మురళీమోహన్.."






**జనసముద్రం పూతలపట్టు ఆగస్టు 14**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసిన శుభసందర్భంగా పూతలపట్టు నియోజకవర్గ రైతులు భారీ కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిధిగా హాజరైన. "పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ "లి ట్రాక్టర్ నడపి రైతుల కృతజ్ఞతల భారీ ర్యాలీని ప్రారంభించారు. బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ నాయుడు మరియు ఐదు మండలాల అధ్యక్షుల సారధ్యంలో సాగిన ఈ ట్రాక్టర్ ర్యాలీ రంగంపేట క్రాస్ నుండి పూతలపట్టు మీదుగా ఆర్వీఎస్ కళాశాల వరకు కొనసాగింది. ఇందులో పూతలపట్టు నియోజకవర్గంలోని రైతు సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ర్యాలీ మొత్తం రైతులు "అన్నదాత సుఖీభవ – రైతు రాజ్యం జయహో", "కూటమి ప్రభుత్వం జిందాబాద్" వంటి నినాదాలతో మార్మోగింది.

ఈ సందర్భంగా శాసనసభ్యులు మురళీమోహన్ గారు మాట్లాడుతూ.. రైతు కష్టం తెలిసిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడూ రైతు సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి వ్యవసాయ రంగానికి బలమైన మద్దతు అందించే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందించి, వారి భారం తగ్గించడం కూటమి ప్రభుత్వం లక్ష్యమని, భవిష్యత్తులో కూడా రైతు అభివృద్ధే ప్రభుత్వం కర్తవ్యం" అని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం రైతుల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచి పోతుందని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన తెలియజేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియూసీ రాష్ట్ర కార్యదర్శి యువరాజుల నాయుడు, చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగారపు గోపి, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు మరియు నియోజకవర్గం నాయకులు, రైతులు పాల్గోన్నారు.

# ప్రధాన రహదారిపై కూరుకుపోయిన డీసీఎం వాహనం

- ఇరువైపులా ఆగిన వాహనాలు
- మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో చక్కబడిన రహదారి



**జనసముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు 14:**

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రం నుండి హుస్నాబాద్ వెళ్లే ప్రధాన రహదారి లోని కోహెడ క్రాసింగ్ వద్ద రోడ్డు మరమ్మత్ పనులు జరగడంతో పాటు,ఇటీవలి వర్షాలకు డీసీఎం వాహనం గురువారం దిగబడిపోయి రాకపోకలు స్తంభించాయి

దీంతో రెండు వైపులా వాహనాలు వెళ్లలేక రోడ్డుపై నిలిచిపోయాయి. ఇదే మార్గంలో హుస్నాబాద్ వెళుతున్న మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి వాహనం కూడా అందులో చిక్కుకు పోయింది. వెంటనే రోడ్డు కాంట్రాక్టర్, సూపర్వైజర్ దృష్టికి తీసుకెళ్లి డీసీఎం వ్యాన్ తొలగించే ప్రయత్నాన్ని చేయాలని కోరగా వారు స్పందించలేదు. దీంతో స్థానిక శాసనసభ్యులు బలహీన వర్గాల సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ సమస్యను చక్కదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

స్థానికఎస్సైఅభిలాష్, బ్లూ కోర్ట్ సిబ్బంది, పెద్ద సముద్రాల గ్రామపంచాయతీ కార్యదర్శి తమ సిబ్బందితో సంఘటన స్థలం చేరుకొని, క్రేన్ సహాయముతో సదరు వాహనాన్ని రోడ్డు నుండి తొలగించారు. సుమారు రెండు గంటలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడిన ఈ సంఘటనతో మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్ దగ్గరండి మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా సమస్యను పరిష్కరించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అయింది.

# అమెరికా అధ్యక్షుడు ట్రంప్ , దేశ ప్రధాని మోడీ ల దిష్టి బొమ్మలను దహనం చేసిన రైతు కూలి సంఘాలు

## సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి




**ఖానాపూర్ నియోజకవర్గం, జనసముద్రం న్యూస్ ఆగస్టు 14:**

మోడీ, ట్రంప్ ట్రంపు ల దిష్టిబొమ్మను గురువారం జిల్లా సిపిఎం, రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల కేంద్రంలో దహనం చేశారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్న పబ్లిక్ సెక్టర్ కంపెనీలను ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ. నాలుగు లేబర్ కోడ్ లతో కార్మిక హక్కులను కాలరాస్తున్న. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ ముందు సంయుక్త కిసాన్ మోర్చా ఎస్. కే. ఎం ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ. ట్రంప్ దిష్టి బొమ్మలను దహనం చేసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ సార్వ బౌ మాధి కారాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వద్ద తాకట్టు పెట్టేందుకు ప్రధాని మోడీ ప్రయత్నిస్తే దేశం బగ్గున మండుతుందని ఇప్పటివరకు జరిగిన స్వేచ్ఛ వాణిజ్య చర్చలను పార్లమెంటులో సమీక్షించాలని రైతులు. కార్మికుల హక్కులను కాపాడాలని భారతదేశం ప్రత్యక్ష పరోక్షంగా రష్యా నుండి చమురు దిగుమతి చేసుకుంటున్నాందుకు ప్రతి స్పందనగా భారతదేశం నుండి దిగుమతులపై అమెరికా అదనంగా 25 శాతం సుంకం విధించిందని. తాజా ఉత్తర్వులతో సుంకాలను 50 శాతానికి చేరుకుంటుందని. ఇంత పెద్ద మొత్తంలో సుంకాన్ని విధించడం ప్రపంచంలోని ఏ దేశంలోనూ లేదని వివరించారు.

సుంకాలను పెంచడం ప్రపంచంలోని ప్రాముఖ సామ్రాజ్యవాద దేశముగా ఉన్న భారత ప్రజలపై ఆర్థిక ఆంక్షలుగా భావిస్తుందని రష్యా నుండి భారతదేశం చమురు దిగుమతి 1,30 లక్షల మిలియన్ యూరోలు కాగా, అది చైనా దేశం రష్యన్ నుంచి దిగుమతి కంటే 1,90 లక్షల మిలియన్ యూరోలు తక్కువని అయినప్పటికీ చైనాపై అమెరికా సుంకాలు కేవలం 30 శాతం మాత్రమే ఉన్నాయని తెలిపారు. భారత దేశంలో 50 శాతం కంటే ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయం ద్వారా జీవనోపాధి పొందుతున్నారని వారన్నారు. దేశంలో వ్యవసాయంపై ఆధారపడిన శ్రామిక శక్తి 48 శాతం ఉండగా. అమెరికాలో అది కేవలం 2, 6 శాతం మాత్రమేనని అమెరికా ఒత్తిడికి లొంగి పోవద్దని. ఇండో యు కే ఎఫ్ టి ఎసి ఈ టి ఎతో సహా ఎఫ్ టి ఎల పై ఇప్పటివరకు జరిగిన చర్చలను పార్లమెంటరీ సమీక్ష చేయాలని రైతులు కార్మికుల హక్కులను కాపాడాలన్నారు. భారత ఆర్థిక వ్యవస్థపై విధించిన ఆర్థిక ఆంక్షలను వ్యతిరేకంగా రైతులు, కార్మికులు, ప్రజలు దేశవ్యాప్తంగా తిరుగుబాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దుంపల రంజిత్ సిఐటియు జిల్లా కార్యదర్శి.రత్నంతిరుపతి. మల్లన్న. కొండు సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాం నగర్ కు రోడ్డు వేసేదెన్నడో..?

-బిటి రోడ్డుకు నిధులు మంజూరైన నిర్మాణంలో జాప్యం
-వర్షాలకు రోడ్డు బురద మయమై ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు
-బిటి రోడ్డు నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
-ఇంజమూరి శేఖర్ నిజాం నగర్ వాసి





**జనసముద్రం న్యూస్ ఆగస్టు 14: డిండి :-**

దేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని నిజాం నగర్ గ్రామానికి బిటి రోడ్డు లేక మట్టి రోడ్డుతో గ్రామస్తులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామవాసి వింజమూరి శేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి రోడ్డు కాస్త గుంతల మయంగా మారి,నీటి గుంతలతో బురద మయంగా మారి గ్రామానికి వెళ్లకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గత ప్రభుత్వంలో దాసరి నెమలిపూర్ నుంచి వయా ఆకుతోటపల్లి,నిజాంనగర్ మీదుగా చెరుకుపల్లి పి.డబ్ల్యు.డి రోడ్డు వరకు 10.5 కిలోమీటర్లకు నిధులు మంజూరై,టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అయినప్పటికీ బిటి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో గ్రామానికి వెళ్లాలంటే ప్రజలు నానా అవస్థలుపడాల్సినపరిస్థితిఎదురైందనితెలియజేశారు. నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తి అయిన పనులు ప్రారంభించకపోవడం పట్ల అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందన్నారు.తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పనులు త్వరగా ప్రారంభించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 50% శుంకాలువిధించడం వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం

## పడుతుంది అని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 14 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్**

అమెరికా సామ్రాజ్యవాదానికి మోడీ ప్రభుత్వం లొంగవద్దని 50% సుంఖాలు భారత పై విధించడం తీవ్రనష్టం జరుగుతుంది అని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అమెరికా విధించిన సుంకాలను తక్షణమే ఉపసంహరించాలని కోరారు

హుజూర్నగర్ లో హమాలి కార్మికుల సమావేశంలో రోషపతి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ దేశాలపై పెత్తనం చేయాలని అమెరికా చూస్తుందని పార్టీలకతీతంగా అందరూ వ్యతిరేకించాలని కోరినారు వివిధ దేశాలలో సైనిక చర్యలు వల్ల అయుధవ్యాపారం తో ప్రపంచ దేశాలు దోపిడు చేస్తుందని విమర్శించారు విచిత్రం ఏమిటంటే మన దేశం అమెరికా కు ఎగుమతులు చేస్తే 50% సుంకాలు విధించుతుంది అదే అమెరికా నుండి దిగుమతి చేస్తే వస్తువులకి జీరో శు ంకాలు ఉండాలని అంటూ మోడీ ప్రభుత్వం పై ట్రంప్ ఒత్తిడి చేస్తున్నాడని విమర్శించినారు చైనా పై అమెరికా సుంఖాలు విధిస్తే అదే స్థాయిలో అమెరికాపై కూడా చైనా సుంకలఅదనంగావిధించితిరుగుబాటు చేసిందనిఅన్నారు అలాగే మోడీ దీటైన సమాధానం చెప్పాలని తను మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగి వ్యవహరిస్తున్నారని విమర్శించారు తక్షణమే భారతదేశం బానిస బతుకు కాదని గట్టిగా ఎదుర్కోవాలని అమెరికా వస్తువులపై కూడా శుంకాలు విధించే ప్రయత్నం మోడీ ప్రభుత్వం గట్టిగా చేసి ట్రంప్ సరైన సమాధానం చెప్పాలని రోషపతి అన్నారు

ఈ కార్యక్రమంలో టిఎన్టిసి నాయకులు గుండెబోయిన వెంకన్న రామయ్య వెంకటేశ్వర్లు రాజేష్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు





# నిండిన దనకుంట వృధాగా పోతున్న నీరు



**జనసముద్రం న్యూస్ ఆగస్టు 14 డిండి :**

గత పది రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని కుంటలుదండిగా నిండి నీటితో కలకలలాడుతున్నాయి. డిండి గ్రామ శివారులో ఉన్న దన కుంట భారీ వర్షాలకు నిండితూమునుండినీరు వృధాగా పోతున్నది.దనకుంటలో నీరు నిలువ ఉండకుండా అక్రమార్కులు ఇటీవల తూమును ధ్వంసం చేసి నీరు వృధాగా పోయే తీరుగా చేశారని గ్రామస్తులు తెలిపారు.దనకుంటలో నీరు నిల్వ ఉంటే గ్రౌండ్ వాటర్ పెరిగే అవకాశాలు,పశువులకు, జీవరాశులకు తాగునీటి వసతి ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు.కాబట్టి ఈ విషయాన్ని రెవిన్యూ , ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి దనకుంటలో నీరు నిలువ ఉండేటట్టు కృషిచేసి నీరును వృధాగా పోకుండా ఆపాలని రైతులు,గ్రామస్తులు వేడుకుంటూఅధికారులకుపత్రికాముఖంగావిజ్ఞప్తి చేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram